
అనంతపురం వార్త



బుధవారం, 03 జనవరి 2018 | పేజీలు : 16

అమగొండ పాళ్యం రాఘుప్పగారిపల్లి

గ్రామాలను ఆదర్శంగా మారుస్తా

-ఛీప్ విప్ పల్లె



మాట్లాడుతున్న ఛీప్ విప్ పల్లె, చిత్రంలో కలెక్టర్, ఇతర అధికారులు

-ఎకలాజికల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం

- కలెక్టర్ వీరపాండియన్

వివరాలు 15లో

పావగడకు తుంగభద్ర జలాలు



తాగునీటికి సరఫరా 2నెలల్లో రూ.2352కోట్ల ప్రాజెక్టు ఆరంభం

అనంత సరిహద్దు గ్రామాలకు మేలు జరిగేనా ...

అనంతపురం,జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి :

తాగునీటికి సతమతం అవుతున్న తుమకూరు జిల్లా పావగడ తాలూకాకు తుంగభద్ర జలాలను పైపుల ద్వారా అందించేందుకు కర్ణాటక మంత్రివర్గం సభ నిర్ణయించింది. బెంగళూరులో మంగళవారం ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను న్యాయశాఖ మంత్రి టి.బి.జయచంద్ర విలేకరులకు తెలియజేశారు.ఈ ప్రాజెక్టునకు రూ.2352కోట్లు వ్యయం కానుంది.బళ్లారి జిల్లాలోని తుంగభద్ర ఆనకట్ట బ్యాక్‌వాటర్ (ముంపునీరు)ను ఇందుకోసం వినియోగించుకుంటారు.

ఏటా 2టిఎంసి ల నీటిని దీనికోసం వాడుకుంటారు.బళ్లారిజిల్లా చెళ్లకెరె,మొళకాళ్మూరు,తుమకూరు జిల్లా శిరా తాలూకాల సరిహద్దుల గుండా ఈ జలాలను తాగునీటి పైపుల ద్వారా పావగడ తాలూకాకు సరఫరా చేస్తారు.పైన పేర్కొన్న తాలూకాల సరిహద్దు గ్రామాల్లో దళితులు వెనుకబడిన కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నందువలన ఆయా గ్రామాలకు ఈ నీటిని అందిస్తారు. రెండునెలల్లో ఈ పథకం అమల్లోకి రానుంది.ఫ్లోరైడ్ కాలుష్యం అత్యధికంగా ఉన్న గ్రామాలకు తుంగభద్ర జలాలను అందిస్తారు.ఈ ప్రాజెక్టు నకు తుంగభద్ర వాటర్‌బోర్డు నుంచి అనుమతి లభించిందని మంత్రి తెలిపారు.పావగడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కూడా ఈ నీరు లభించనుంది.కాగా కర్నాటక ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయం ద్వారా అనంతపరం జిల్లాలోని హెచ్‌ల్‌సికి, కరర్నాలు జిల్లాలోని ఎల్‌ఎల్‌సికి నీటి కోత పడే అవకాశం ఉందని రాయలసీమ రైతులు ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం రిజర్వాయరుకు తుంగభద్ర రిజర్వాయరు నిండిన తర్వాత నీరు వస్తున్న విషయం తెలిసిందే తాజాగా కర్నాటక ప్రభుత్వం నిర్ణయం ద్వారా శ్రీశైలం రిజర్వాయరుకు తుంగభద్రనుంచి నీరు రావడం తగ్గే అవకాశం ఉంది.ఆయితే కర్నాటక ప్రభుత్వానికి తుంగభద్ర బోర్డునుంచి కేటాయింపుల మేరకే నీరు తీసుకుంటామనీ ఆనిర్ణయం ద్వారా ఆంధ్రా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్నాటక ప్రభుత్వం చెబుతోంది.

ప్రజా కళలను

కాపాడుకోవాలి

- బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాల్లో వక్తల పిలుపు
- ఘనంగా ప్రారంభమైన ప్రజా నాట్యమండలి రాష్ట్ర మహాసభలు



ప్రజా నాట్యమండలి రాష్ట్ర మహాసభలో పాల్గొన్న కళాకారులు

అనంతపురం కల్చరల్ జనవరి 2 ప్రభాతవార్త

సాంస్కృతిక రంగ పతనావస్థకు ప్రతీకగా తెలుగు సినిమా ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రజా కళలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర 9వ మహాసభలు మంగళవారం స్థానిక

మిగతా 15లో

పార్టీలకు అతీతంగా అర్హులందరికి

ప్రభుత్వ పథకాలు అందాలి



సభలో మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

- సాధికార మిత్రలు అర్హులను గుర్తించాలి
-పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం
- 5వ విడత జన్మభూమి-మాఊరు ప్రారంభ సభలో మంత్రి పరిటాల సునీత



ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న మంత్రి

చంద్రన్న సంక్రాంతి కిట్‌ను అందజేస్తున్న మంత్రి



వివరాలు 15లో..

ఐకమత్యంతోనే అభివృద్ధిసాధ్యం






జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాలవ, జెడ్పీచైర్మెన్ పూల నాగరాజు

రాయదుర్గం జనవరి 03 ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ఐక్యమత్యంతో చర్చలు జరిపినప్పుడే అభివృద్ధి సాధ్యమని గ్రామీణ గృహానిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మత్రి కాలవ శ్రీనివాసులు సూచించారు. నియోజక వర్గంలోని డి హిరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామంలో సర్పంచు వెంకటేసులు అధ్యక్షతన ఐదవ విడుత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత వ సంక్షేమ పథకాలు అభివృద్ధిపై పలు అంశాలు వివరించారు. ముందుగా వివిధ ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జెడ్పీచేర్మెన్ పూల నాగరాజుతో కలసి పరిశీలించి అనంతరం అధికారులు, ప్రజలచే జన్మభుమి ప్రతిజ్ఞ చేయించారు. సాధికార మిత్రులు

ఇంటింటికి వెళ్ళి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి

మిగతా 15లో



హిందూపురం వార్త

లేపాక్షి, చిలమత్తూరు

స్వామి వివేకానంద జయంతి వేడుకలపై సమావేశం

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతి ఈనెల 12న ఉన్న సందర్భంగా వేడుకల నిర్వహణపై భారతీయ జనతాపార్టీ నాయకులు మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సమావేశమై చర్చించారు. నాయకులు పార్థసారథి, రమేష్‌రెడ్డి, వరప్రసాద్, ఆదర్శ, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమలేశు మొదలగువారు పాల్గొన్నారు. జనవరి 12 నుంచి 19 వరకు స్వచ్ఛభారత్, వ్యాసరచన పోటీలు, పతంగుల వేడుక, మొదలగునవి చేపట్టాలని నిర్ణయించారు. జనవరి 12న చిన్నమార్కెట్ నుంచి యువచైతన్య ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



మాట్లాడు తున్న బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి

జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

పెనుకొండ, జనవరి 2 ప్రభాతవార్త

నియోజకవర్గంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ వీరపాండ్యన్‌కు జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు రవూఫ్, పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు. మండలం లోని గుట్టూరులో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కలెక్టర్‌కు సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేయగా స్పందించిన కలెక్టర్ పరిశీలించి తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

జనం కోసమే.. జన్మభూమి జైత్రయాత్ర

- గంగంపల్లి, వానవోలులో ఎంపిపి నిమ్మల విద్యాధరణి

గోరంట్ల, జనవరి 2 ప్రభాతవార్త

దివంగత నేత నందమూరి తారకరామారావు నోటి వెంట జాలువారిన ప్రజల వద్దకే పాలన నెరవేర్చాలన్న తరహాలోనే జనం కోసమే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల ద్వారా జైత్ర యాత్రకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మండల ఎంపిపి నిమ్మల విద్యాధరణి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మండలంలోని ఎగువగంగంపల్లి, వానవోలు పంచాయితీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను అధికారుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గంగంపల్లి గ్రామంలో తహశీల్దార్ మసూద్‌అలీ, వానవోలు గ్రామంలో ఎంపిడిఓ ఆజాద్ నేతృత్వంలో ప్రారంభించిన కార్య క్రమాలకు ఎంపిపితోపాటు ఎంపి నిమ్మల క్రిష్టప్ప కుమారుడు నిమ్మల శిరీష్, మండల కన్వీనర్ సోమశేఖర్, మండల స్పెషలాఫీసర్ రత్నమయ్య, గంగంపల్లి సర్పంచు గంగులమ్మ, వానవోలు సర్పంచు శ్రీరంగమ్మల నేతృత్వంలో రెండు గ్రామాల్లో కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గంగంపల్లి పంచాయితిలోని 6 గ్రామాల పరిధిలో మంజూరైన 5 రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపిపి చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన సాధికారిక సర్వే ద్వారా మండలానికి 139 రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. మండల వ్యాప్తంగా 108 గ్రామాలు ఉండగా 135 రేషన్‌కార్డులు మంజూరుతోపాటు మండలంలోని 16 పంచాయితిలకు గాను 400 పెన్షన్లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కొండ్రెడ్డిపల్లి గ్రామాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు చిన్నచూపు చూస్తున్నారని, కనీస మౌళిక సదుపాయాలు కొరవడుతున్నాయని సమావేశం వద్ద ఆ గ్రామస్తులు వేడుకోవడం ప్రాధాన్యతను సంచరించుకుంది. అనంతరం ఐసిడిఎస్ నేతృత్వంలో గర్భిణులకు ఎంపిపి చేతులమీదుగా సీమంత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వానవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పంచాయితి పరిధిలోని 10 గ్రామాలకు గాను 15 రేషన్‌కార్డులు మాత్రమే మంజూరుకావడంతో వాటిని పంపిణీ చేశారు. త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసి పంపిణీ చేస్తామని ఎంపిపి తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచు కుమారుడు హరి నేతృత్వంలో పార్టీ నాయకులకు, అధికారులకు, కార్యకర్తలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుంగా ఎస్ఐ సుధాకర్‌యాదవ్ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇందిరమ్మ, వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి కేశవరెడ్డి, ఎన్జీవో నేత సుబ్బారెడ్డి, రామస్వామి, నరసింహులు, బాలకృష్ణ, రవినాయక్, ఈశ్వరయ్య, కృష్ణమూర్తి, మాజీ సర్పంచు ఆంజనేయులు, రుషభ, వివిధశాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎంపిపి

ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలి : ఎంపిపి, జడ్పిటిసి

చిలమత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతిపేదవాడికి అందాలన్నదే లక్ష్యం అని ఎంపిపి నౌజియాబాను, జడ్పిటిసి లక్ష్మినారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చాగలేరు గ్రామంలో 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ప్రారంభించిన వారు సమావేశంలో మాట్లాడుతూ కూడు, గుడ్డ, గూడు ఈ మూడు అంశాలనే ప్రభావితం చేస్తూ టిడిపి ప్రభుత్వం, సిఎం చంద్రబాబునాయుడు ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందాలన్నదే ముఖ్య ఉద్దేశంతో గ్రామీణ క్షేత్రస్థాయిలో జన్మభూమి కార్యక్రమాల ద్వారా వినతుల రూపంలో సమస్యలు తెలుసుకోవచ్చని ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని వారు చెప్పారు. ఎన్‌టిఆర్ గృహ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు వారు వివరించారు. అనంతరం అంగన్వాడీలలో గర్భిణి స్త్రీలకు సీమంతాల కార్యక్రమం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతిప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ రమణ, రాష్ట్ర చంద్రదండు ఉపాధ్యక్షుడు అన్సర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, కన్వీనర్ బాబురెడ్డి, మాజీ కన్వీనర్ నందీశప్ప, టిడిపి నాయకులు మన్సూర్, అశ్వర్థప్ప, సోము తదితరులు పాల్గొన్నారు.



సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర స్థాయిలో టేకులోడు గురుకుల విద్యార్థినుల ప్రతిభ



రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థినులతో పాఠశాల యాజమాన్యం

చిలమత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త

ఇటీవల విశాఖపట్నం జిల్లా సింహాచలం బిసి గురుకుల పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడాల్లో వివిధ విభాగాల్లో మండల పరిధిలోని టేకులోడు గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభను కనబరచినట్లు మంగళవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100, 200 మీటర్ల పరుగు పందెంలో 6వ తరగతికి చెందిన సుచిత్రకు 3వ ర్యాంకు, 400 మీటర్ల పరుగు పందెంలో 10వ తరగతి పి.మానసకు రెండవ ర్యాంకు, 800, 1500 మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతికి చెందిన హిందుకు 2వ ర్యాంకు, లాంగ్‌జంప్‌లో సాయిగీతకు 3వ ర్యాంకు, ట్రిపుల్ జంప్‌లో సుచిత్రకు 2వ ర్యాంకు, జావలింగ్ త్రోలో హైమావతికి 3వ ర్యాంకు, 400-100 రిలేలో సుచిత్ర, మానస, సాయిగీత, మాధవిలకు రెండవ ర్యాంకు, చదరంగం పోటీలలో 10వ తరగతికి చెందిన స్వాతి రన్నర్స్‌గాను నిలిచి క్రీడల్లో ప్రతిభ కనబరచి షీల్డ్‌లు, ట్రోఫిలతో ప్రశంసా పత్రాలు పొంది ఉన్నట్లు ఆమె వివరించారు. విద్యార్థినిలలో క్రీడా నైపుణ్యతను పెంచి విజయాలు సాధించేందుకు నిత్యం శ్రమిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుని గీతను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయసింహనాయుడు, ప్రసాద్, రవి, సత్యనారాయణమూర్తి, రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తీర్చేందుకే జన్మభూమి



పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలో కొండూరు, నాయనపల్లి గ్రామాల్లో మంగళవారం 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు పట్టాదారు పాసుపుస్తకాలు, రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు తదితర వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి హనోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం చేపడుతుందని ప్రజలకు ఏమైన సమస్యలు ఉంటే ఈ కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరు సర్పంచు శివప్ప, నాయనపల్లి సర్పంచు సదాశివారెడ్డి, జడ్పిటిసి ఆదినారాయణరెడ్డి, ఎంపిటిసి నాగభూషణం, ఎంపిడిఓ సులోచన, తహశీల్దార్ ఆనంద్‌కుమార్, ఆర్ఐ మురళి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి : జడ్పిటిసి

అగళి, జనవరి 2 ప్రభాతవార్త

జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక అని జడ్పిటిసి శైలజరామకృష్ణ అన్నారు. మంగళవారం పి.బ్యాడగెర, హెచ్‌డిహళ్ళి గ్రామ పంచాయితీ పరిధిలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి హాజరై ప్రసంగించారు. ముందుగా జన్మభూమి కార్యక్రమంపై ముఖ్యమంత్రి సందేశం ప్రతిజ్ఞ అనంతరం సమావేశం ప్రారంభమైంది. సామాన్య ప్రజలు రేషన్ కార్డులు, ఇండ్లు, పింఛన్లు, ఇండ్ల పట్టాలు, డ్రైనేజిలు, సిమెంటు రోడ్లు, కమ్యూనిటీ భవనాలు లాంటి సమస్యల పరిష్కారం కోసం రోజు కార్యాలయం చుట్టూ తిరగకుండా మండలస్థాయి అధికారులు గ్రామాల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జడ్పిటిసి తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం రైతుల పక్షిపాతి అన్నారు. ఒక్క అగళి మండలానికే పంట నష్టపరిహారం కింద రూ.10 కోట్లు, పంటల బీమాకు రూ.10 కోట్లు, రుణమాఫీ రూ.15 కోట్లు విడుదలై రైతులు తీసుకున్నారని చెప్పారు. అదేవిధంగా పేదలు వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బుల్లో 75 శాతం సిఎం సహాయనిధి కింద దాదాపు నియోజక వర్గానికి ఇప్పటివరకు రూ.10 కోట్లు సాయం అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే చెందుతున్నారు. పెద్ద ఎత్తున రైతుల కోసం ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, డ్రిప్పులు అందిస్తున్నామని చెప్పారు. ఒక్కో వ్యక్తికి 5 కేజిల బియ్యాన్ని అందించడంతోపాటు వృద్ధులకు వెయ్యి, వికలాంగులకు రూ.1500 పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఒక్క అగళి మండలానికే నెలకు రూ.50 లక్షలు పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు. దీంతోపాటు ప్రతిగ్రామంలోనూ సిమెంటు రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అడిగిన వారందరితోపాటు అర్హులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఉగాది పండుగకు కొత్త రేషన్‌కార్డులతోపాటు పెన్షన్లు, ఇండ్లు అందజేస్తామన్నారు. దీంతోపాటు బిసి, ఎస్‌సి, ఎస్‌టి మహిళల వివాహం కోసం ఉగాది నుండి పెళ్లి కానుకలను అందజేస్తామని చెప్పారు. ఉగాది నుండే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని అందజేసి ఆదుకుంటామన్నారు. 2018 డిసెంబర్ నాటికి హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలోని చెరువులన్నింటికి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం ప్రభుత్వం అని మరోసారి ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఓట్ల రూపంలో ఆశీర్వాదం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మంజునాథ్, ఎంపిపి లక్ష్మమ్మ, సింగిల్‌విండో అధ్యక్షులు అనసూయమ్మ శ్రీనివాస్, తహశీల్దార్ శివశంకర్, ఎంపిడిఓ సోనిబాయి, ఎంఈఓ గోపాల్, వెలుగు ఎపిఎం పిలిప్స్, కార్యదర్శి మల్లికార్జున, ఏఇలు రమేష్, సంతోష్, ఎస్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమిలో మాట్లాడుతున్న జడ్పిటిసి శైలజరామకృష్ణ

అనంతపురం వార్త

ప్రజా సంక్షేమమే ప్రభుత్వధ్యేయం ప్రభుత్వవిప్ యామినీబాల

బుక్కరాయసముద్రం జనవరి 2 ప్రభాతవార్త

ప్రజాసంక్షేమమే ప్రభుత్వధ్యేయ మని ప్రభుత్వవిప్ శింగనమల శాసనసభ్యులు యామినీబాల అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండలంలోని నీలాంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన 5వ విడుత జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ హాజరైనారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు బడుగు,బలహీనవర్గాలవారికి పెద్దపీఠంవేశారు.ఒక్క తెలుగుదేశంపార్టీ లోనే పార్టీలకు అతీతంగ సంక్షేమపథకాలను అందజేసిన ఘనత ఒక్క టిడిపికి మాత్రమేచెందుతుందన్నారు.3 సంవత్సరాల 6 నెలల పరిపాలనలో రైతులకు ఉచితకరెంటు,పెంక్షన్లుపెంపు, డ్వాక్రమహిళల పావులావడ్డిరుణాలు ,రేషన్‌కార్డులు,ముఖ్యంగ రైతుల రుణమాఫి, ఇన్‌పుట్‌సబ్సిడీ,పక్కాగృహాలు,వ్యక్తిగతమరుగుదొడ్లు,తోపాటు చంద్రన్నబీమ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్,విధ్యార్థులకు ఉపకారవేతనాలు,అరోగ్యం, అంగన్‌వాడి కార్యక్రమాలు,స్వఛ్చఆంధ్ర,విధ్య,గ్రామాల్లో మౌలిక వసతులు,సహజ సిద్ధవనరులు,నీటిలభ్యత,వ్యవసాయం,పశుసంపద తదితిర అంశాలను పేదప్రజలకు అందేలాచేశామన్నారు.

అనంతరం అర్హులైనవారికి పెంక్షన్లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమానికి అమేతోపాటు టిడిపి రాష్ట్రప్రదానకార్యదర్శి అలంనరసా నాయుడు,జెడ్‌పిటిసి రామలింగారెడ్డి,మండల కన్వీనర్ అశోకుమార్ గ్రామ సర్పంచ్ రంగమ్మతోపాటు టిడిపినాయకులు కుళ్ళాయిరెడ్డి, హనుమం తురెడ్డి, కేశన్న,డీజల్ నాగరాజు, ఎంపిటిసి నారాయణస్వామి,గోవిందురెడ్డి, మల్లికార్జు నరెడ్డి,ఆదినారాయణ, జొన్నరామయ్య,రమేష్, ,గుర్రప్ప తోపాటు అయాశాఖల అధికారులు గ్రామప్రజలు తదితిరులు పాల్గొన్నారు.

విద్యతో మహిళలకు రాజ్యాధికారం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త

విద్యతోనే మహిళలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ పేర్కొన్నారు. సందర్భంగా మంగళవారం సాకే నరేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని జనవరి 3 నుండి ఫిబ్రవరి 3 వరకు నిర్వహిస్తున్నామన్నారు. రన్‌ఫర్ ఉమెన్ ర్యాలీని నగరంలోని అంబేద్కర్ విగ్రహం నుండి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని.. మహిళా సాధికారితే ధ్యేయంగా చిత్తశుద్దితో పని చేసినప్పుడు మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణిస్తారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురేష్, వేణు, ప్రసాద్, మంజు, అంజలి, శైలజా, సుప్రజ, రమాదేవి, మనీషా, శ్రీలక్ష్మి, మౌనిక, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌డిఓ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త

అనంత స్టూడెంట్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీచేశారు. స్థానిక రైల్వేస్టేషన్,బస్టాండ్ సమీపాన ఉన్న పేద వృద్ధులకు ఉచితంగా ఉచితంగా ఏఎస్‌డీఓ అధ్యక్షులు జీతిన్ పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గూడు లేక బస్టాండ్, ప్లాట్ ఫారాల్లో నిద్రిస్తున్న వృద్ధులకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దుప్పట్లు అందజేయడంతో వృద్ధులు సంతోషిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిష్, నవీన్, చిరు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

మౌజన్ షారుఖ్ హత్యను సిబిఐకు అప్పగించాలి

- ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ నదీమ్, దాదాగాంధీ, ఇంతియాజ్‌లు డిమాండ్

అనంతపురంకలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్రంలోని రాజమండ్రిలోని రాజమహేంద్ర వరంలో ఇటీవల మసీదులో మతోన్మాదుల చేతులో మౌజన్ షారుఖ్ హత్యకు గురి అయ్యారని.. ఈవిషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని.. హత్యకు పాల్పడిన మతోన్మాదులైన మణిరత్నంఅనే సైకో హత్యచేశారని.. ఈఘటనపై సీబీఐకు అప్పగించాలని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం సమన్వయకర్త నదీమ్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు దాదాగాంధీ, అవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్‌లు మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. హత్యకు గురైన మౌజన్ షారుఖ్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 25లక్షలు నష్టపరిహారంతోపాటు ఇళ్లు, పింఛన్, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న ఈద్గా మసీదు నుండి టవర్‌క్లాక్ మీదుగా కలెక్టర్‌వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జాఫర్, అనీఫ్, దళితహక్కుల పోరాటసమితి నాయకులు ప్రభాకర్,మల్లికార్జున, బాలపెద్దన్న, షేక్షావలి, ఏఐటియూ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్-1938 క్యాలెండర్ ఆవిష్కరణ

పామిడి, జనవరి 02 ప్రభాతవార్త

మండల విద్యాధికారి జయానాయక్, తహశీల్దార్ రమణారెడ్డి మంగళవారం స్థానిక ఎంఆర్‌సిలో ఏపిటిఎఫ్-1938 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాలన్నీ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడుతూనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి వుందన్నారు. ఏపిటిఎఫ్-1938 అధ్యక్ష, కార్యదర్శులు అల్లాబకాష్, విష్ణువర్ధన్‌శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని పాఠశాలల్లో మౌళిక సధుపాయాల కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ సామర్థ్యాల పెంపుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రతిఒక్కరూ నూతనోత్సాహంతో ఒక ప్రణాళిక బద్ధమైన క్రమశిక్షణను అలవర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏపిటిఎఫ్-1938 జిల్లా అధ్యక్షులు కులశేఖర్ రెడ్డి, హరిత, బాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు, మురళీధర్, కొండారెడ్డి, అశ్వర్థరెడ్డి, రామ్మోహన్, ఆధినారాయణ, పద్మనాభరెడ్డి, నాగిరెడ్డి, రమేష్, రిటైర్డు ఉపాధ్యాయుడు అనంతయ్య, ఎంఆర్‌సి సిబ్బంది పవన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

జెసి కుటుంబం మైనార్టీలకు అండగా నిలుస్తోంది

- జిల్లా మైనార్టీ టిడిపి అధ్యక్షులు సయ్యద్ సైఫుద్దీన్

అనంతపురం, ప్రభాతవార్త

జెసి కుటుంబం మైనార్టీలకు అండగా నిలుస్తుండడంతో పాటు టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మైనార్టీ సంక్షేమ పథకాలతో మైనార్టీలు టిడిపి పట్ల ఆకర్షితులవుతున్నారని జిల్లా మైనార్టీ టిడిపి అధ్యక్షులు ఫజులుద్దీన్ తెలిపారు. మొదటి నుండి టిడిపి పార్టీని నమ్ముకొన్నందు వల్ల తనకు ఈ పదవి లభించిందన్నారు. 15 సంవత్సరాలుగా టిడిపిలోనే ఉన్నానని, గతంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా, నగర మైనార్టీ అధ్యక్షులుగా పని చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. చంద్రబాబులోపాటు పాదయాత్రలో కూడా పాల్గొన్నానన్నారు. ఇమాంలకు, మౌజన్లలకు జీతాలు ఇవ్వాలనే ప్రతిపాదనను మొదటతానే టిడిపి అధినేతదృష్టికి తీసుకెళ్లానన్నారు. ప్రభుత్వం దుకాన్ మకాన్, చంద్రన్న రంజాన్ తోఫా, దుల్హాన్ స్కీమ్, సబ్సిడీకి రుణాలు లాంటివి ప్రవేశపెట్టడం ద్వారా మైనార్టీలకు టిడిపి దగ్గరైందన్నారు. ఎంపిజెసి దివాకర్ రెడ్డి మైనార్టీలను అండగా నిలుస్తున్నారన్నారు. జిల్లా మైనార్టీ టిడిపి అధ్యక్షులుగా నియమితులు కావడానికి జెసి పవన్‌రెడ్డి కృషి కూడా ఉందన్నారు. యువనేత పవన్‌రెడ్డి తనవద్దకు ఏ చిన్న సమస్యను తీసుకువచ్చినా, వెంటనే పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. అలాంటికుటుంబంపై కొందరు ఆరోపణలు గుప్పించడం బాధకరంగా ఉందన్నారు. జెసి అభివృద్ధి కాంక్షిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బాబాఫక్రుద్దీన్,గౌస్,ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- ప్రత్యేకాధికారి గురుమూర్తి, తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీఓ జల్లా శ్రీనివాసులు

రాప్తాడు, జనవరి 2 ప్రభాతవార్త



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీఓ జల్లా శ్రీనివాసులు

మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ది చేకూరుస్తామని ప్రత్యేకాధికారి గురుమూర్తి, తహసీల్దార్ పి.నాగభూషణం, ఎంపీడీఓ జల్లా శ్రీనివాసులు తెలిపారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని బోగినేపల్లి, పాలచెర్ల గ్రామాల్లో సర్పంచులు గుగ్గిళ్ల పార్వతమ్మ, సదానంద రెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వ మండలవ్యాప్తంగా ఇప్పటి వరకు మండలవ్యాప్తంగా బోగినేపల్లిలో 187, పాలచెర్లలో 165 పింఛన్లు వస్తున్నాయన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామన్నారు. విద్య, వైద్య, ఆరోగ్యంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. రైతుల భూములకు సంబంధించి అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచామన్నారు. గ్రామాల్లో పారిశుద్య నిర్వహణ, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, వీధిలైట్లు నిర్వహణలో ముందున్నామన్నారు. అనంతరం అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరు అర్హత పత్రాలను అందజేశారు. గ్రామాల్లో సమగ్ర ప్రగతిని సాధించడమే లక్ష్యమన్నారు. సాయంత్రం 3గంటలకు సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని అయా గ్రామాల్లో టీవీల్లో ప్రసారాన్ని ప్రజలు వీక్షించేశారు. కార్య క్రమంలో ఎంఈఓ మల్లికార్జున, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, వెలుగు ఏపీఎంగోపాల్, ఏఓ రాకేష్‌నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ జేఈలు జనార్దన్, గంగాధర్, వార్డన్ మారుతీ, విద్యుత్ ఏఈ నారాయణస్వామి, ఏపీఓ చెన్నకేశవులు, పశువైద్యాధికారి కృష్ణ, ఆర్‌ఐలు కుళ్లాయప్ప, బోగన్నగౌడ్, సర్వేయర్ లోకనాథ్, వీఆర్‌ఓలు శ్రీనివాసులు, గోవిందరాజులు, పంచాయతీ కార్యదర్శి మహలక్ష్మి, ఏఈఓ భాగ్యశ్రీ, టీడీపీ మండల కన్వీనర్ గుజ్జల నారాయణస్వామి, తెలుగురైతు నెట్టెం లక్ష్మినారాయణ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఇంద్రశేఖర్, బోగినేపల్లి నాయకులు సాగునీటి సంఘం ముత్యాలప్ప, బుక్కచెర్ల సొసైటీ అధ్యక్షులు నాగప్ప, రమేష్, రాము, వెంకటరాముడు, నారా నారాయణ, శేషాచారి, ఓబిరెడ్డి, పాలచెర్ల నాయకులు రామ్మోహన్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, పెద్దన్న, పెదయ్య, డీలర్లు కాటమయ్య, గోపాల్, వైద్యసిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడు కృష్ణమరాజు మృతి

పుట్టపర్తిటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

సీనియర్ పాత్రికేయుడు కృష్ణమరాజు (61) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. వివిధ దినపత్రికలలో రెండు దశాబ్దాలుగా పనిచేసిన ఆయనకు భార్య, ముగ్గరు కూతుళ్లు ఉన్నారు. పుట్టపర్తిలో ఆయన కొన్ని సంవత్సరాల పాటు పాత్రికేయునిగా పనిచేస్తూ ప్రజాసమస్యల పట్ల బాగా స్పందిస్తూ అన్ని వర్గాల వారితో సఖ్యతగా మెలిగేవారు. పాత్రికేయ వృత్తిలో విశేష అనుభవం కలిగిన ఆయన పలువురి పాత్రికేయులకు మార్గదర్శకంగా నిలిచారు. ఆయన మృతి పట్ల పుట్టపర్తి, కదిరి, నల్లమడ, అమడగూడు, ఓడిసి ప్రాంతాల పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




సీనియర్ పాత్రికేయుడు క్రిష్ణమరాజు ఫైల్ పోటో

ఈనెల 30న మహాసభను విజయవంతం చేయండి

- నాయీబ్రహ్మణ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున

అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త

ఈనెల 30న విజయవాడలోని బెంచి సర్కిల్‌లో నాయీబ్రాహ్మణులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని.. ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో మహాసభను నిర్వహిస్తున్నామని నాయీబ్రాహ్మణసంఘం జిల్లాఅధ్యక్షుడు మల్లికార్జున తెలిపారు.కావునా జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయీ బ్రాహ్మణ కులస్తులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభను విజయవంతంచేయాలని ఆయనపిలుపునిచ్చారు. అనంతరం మహాసభ కరపత్రాలను విడుదలచేశారు. ఈకార్యక్రమంలో శివకుమార్, నరసింహులు, డిష్ శీన, విజయ్ భాస్కర్, బంకుశీన, నాగరాజు, మల్లికార్జున, ఓబిలేసు, అశోక్, శివశంకర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం వార్త

బత్తలపల్లి, తాడిమర్రి, రామగిరి, కనగానపల్లి, చెన్నెకొత్తపల్లి,ముదిగుబ్బ

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

బత్తలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపేందుకే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసగుప్తా పేర్కొన్నా రు. మంగళవారం మండలంలోని గరిశనపల్లి పంచాయితీ కేంద్రంలో తహశీ ల్దార్ సురేష్‌బాబు అధ్యక్షతన, దంపెట్ల పంచాయితీలో ఎంపిడిఓ ప్రభాకర్‌గౌడ్ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామసభలకు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఆయా అధికారులు వారివారి శాఖల ప్రగతిని చదివి వినిపించారు. అనంతరం సభలకు హాజరైన ప్రజలతో వినతిపత్రాలను స్వీకరించారు. ఆయా గ్రామాలలోని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లబ్ధిధారులకు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. అంతకు మునుపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సందేశాన్ని వినిపించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరనారప్ప, సుబ్బరాయుడు, బొజ్జి, యుగంధర్, నాగార్జున తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.



సంక్రాంతి కానుకలను అందిస్తున్న తహశీల్దార్

మహిళల సమస్యలపై దృష్టిపెట్టండి



వాలంటీర్లతో సమావేశమైన ఎస్ఐ

బత్తలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వారికి తగిన సూచనలు, సలహాలు అందించడంలో పోలీసులకు వారధులుగా వుండాలని మహిళా వాలంటీర్లకు ఎస్ఐ హరూన్‌బాషా తెలిపారు. మంగళ వారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలో నియమింపబడిన 13మంది మహిళాపోలీసు వాలంటీర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను బయటకు చెప్పలేక మథనపడుతుంటారని, అటువంటి వారిని గుర్తించి పరిష్కారామార్గాలను తెలియజేయాలన్నారు. కుటుంభ సమస్యలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, అక్రమ సంభంధాలు తదితర వాటిని పోలీసుల దృష్టికి తీసుకువచ్చి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ నసీమాబేగం, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమితో గ్రామాల అభివృద్ధి





జన్మభూమిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శివసత్యనారాయణ - విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, జనవరి 2 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్ర మాల వల్ల గ్రామాలు అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని మండల ప్రత్యేకా ధికారి శివసత్యనారాయణ అన్నారు. మంగళవారం కునుకుంట్ల, రామాపురం, చిల్లవారిపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వైద్యశిబి రాన్ని ఆయన పరిశీలించి రోగులకు నాణ్యమైన వైద్యసదుపాయాలను అందిం చాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ, పలు రకా ల పింఛన్లను ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఎంపీడీఓ దివాకర్ మాటా ్లడుతూ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని, పాఠశాల ఆటస్థ లాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని, తాగునీటి సౌక ర్యం, మరుగు దొడ్ల నిర్మాణాలు వాటి సద్వినియోగంపై అధికారులను ఆదేశిం చారు. పశువై ద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ జన్మభూమిలో 98పశు వులకు చికి త్సలు నిర్వహించి డీవార్మింగ్ మందు, నట్టల నివారణ, నులిపురు గుల నివా రణ చికిత్సలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గంగిరెడ్డి, ఎం ఈఓ క్రిష్ణమోహన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కౌసల్య పాల్గొన్నారు. డీటీ కరు ణాకర్, ఏఈ మధు, అటవీశాఖ నిర్వహణాధికారి నాగేష్ కుమార్ ఆధ్వర్యం లో ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమం లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి నాగేంద్ర, పలువురు అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, స్థానిక పోలీసులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

శ్వాసమీద ద్యాస వుంచడమే ధ్యానం

- ధ్యానగురువు సుభాష్ పత్రీజి



ధ్యానం గురించి వివరిస్తున్న గురూజి

బత్తలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త

శ్వాసమీద ద్యాస వుంచడంతోనే సర్వరోగాలు మానమవుతాయని, దీనిని ధ్యానం అంటారని ధ్యానగురువు బ్రహ్మర్షి సుభాష్ ప్రతీజి పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ధ్యానకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాసమీద ధ్యాస వుంచి ధాన్యం చేయడం ద్వారా సర్వరోగాలు మాయమవుతాయన్నారు. శ్యాసపైన నియంత్రణ వుంచి, కళ్లుమూసుకుని మనం చేసే ధ్యానం మన శరీరంతో పాటు, ఆరోగ ్యంపైన తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి రోజూ ధ్యానం చేయడం వలన ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందన్నారు. తీవ్ర అనారోగ్యాలను దరిచేర్చే మాంసాహారం మాని శాఖాహారం తీసుకోవడం మంచిదన్నారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఆయనను ఘణంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పలువురు ధ్యానకేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

11న ముఖ్యమంత్రి ధర్మవరం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ, కలెక్టర్ వీర పాండియన్ తదితరులు









కదిరి వార్త

అమడగూరు, తనకల్లు, తలుపుల, ఎన్.పి.కుంట, గాండ్లపెంట, ఓ.డి.చెరువు, నల్ల చెరువు.

లబ్దిదారులకు ప్రభుత్వపథకాలు పంపిణీ చేసిన మున్సిపల్‌చైర్మేన్,సురియాభాను



పథకాలు పంపిణీ చేస్తున్న చైర్మేన్‌సురియాభాను

కదిరి, జనవరి 2,ప్రభాతవార్త;

ప్రభుత్వం విడుదలచేసిన సంక్షేమ పథకాలు చేర్మేన్‌సురియాభాను వంపిణీ చేశారు. మంగళవారం కదిరిమున్సి వల్‌వరిధిలోని కుటాగుళ్ళకచెందిన 1,2,3, 34,36వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది, ఈకార్యక్రమంలో పాల్గోన్న చైర్మేన్‌న్మభూమిలో మంజూరైన రేషన్‌కార్డులు, నూతనపింక్షన్లు,చంద్రన్న బీమాపథకం వంటి పథకాలు పంపిణీ చేపట్టారు. అనంతరం చైర్మేన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుక్కొంటున్న సమస్యలు అధికారులదృష్ఠికి తీసుకరావాలన్న పట్టుదలతో ముఖ్యమంత్రి చద్రబాబునాయుడు జన్మభూమి-మాఊరు కార్యక్రమంచేపట్టి మీఇంటి వద్దకే అధికారులు నాయకులు వచ్చి మీనమన్యలు అడిగి తెలునుకొని వాటికి పరిష్కరిస్తారన్నారు. ఈకార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్‌కె,ప్రమీళ, కౌన్సి లర్లు గంగాధర్,మహిధర్‌రెడ్డి, చంద్రశేఖర్,వివిదశాఖల అదికారులు పాల్గోన్నారు.

రైతులకు ఎస్‌బిఐ బ్యాంక్ ట్రాక్టర్లుపంపిణీ



ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కెడిఆర్ః1 కదిరి,జనవరి2,ప్రభాతవార్తః

కదిరి స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌ఇండియా (ఎడిబి) బ్యాంక్ మంగళవారం కదిరి ప్రాంతంలోని రైతులకు ఎస్‌బిఐ బ్యాంక్ అసిసె ంట్‌జనంల్‌వేనేజర్ శివకుమార్ ట్రాక్టర్లుపంపిణీ చేశారు.కదిరి ప్రంతానికి చెందిన నల్లచెరువు మండలం ఎర్రగుంటపల్లికి చెందినరైతు వెంగ్రటామణ,నల్లచెరువుకు చెందిన వెంకటరెడ్డి,తనకల్లుమండలంకు చెందిన నరసింహులులకు పింపిణీచేయడం జరిగింది,ఒక్కోరైతుకు 5లక్షలవంతున ముగ్గురికి 15లక్షలు బ్యాంక్ అప్పుగా ఇచ్చిందన్నారు.బ్యాంక్ వ్యవసాయపరికరాలకోసం రైతులకు నిభందనలమేరకు రణసదుపాయంకల్పిస్తామన్నారు.రైతురథం పథకంద్వారా ఒక ట్రాక్టర్,మిగిలిన రెండు ట్రాక్టర్లు రైతులకు రుణసౌకర్యంతో ఇచ్చినట్లు బ్యాంక్‌సీనియర్‌మేనేజర్ జె,పక్కిరయ్యతెలిపారు.ఈకార్యక్రమంలో ఫీల్డుఆఫీసర్లుహనుమంత్‌నాయక్. దామోదర్‌లు పాల్గోన్నారు.

సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి ఎందుకు ?



అధికారులను నిలదీస్తున్న దృశ్యం

గాండ్లపెంట ,జనవరి 2, ప్రభాతవార్తః

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గొడ్డువెలగల పంచాయితీలోని గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. అయితే ప్రజలు పరిష్కారం కానటువంటి జన్మభూమి కార్యక్రమం మాకేలా అంటూ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే ప్రజా సమస్యలు అటు ఉంచితే సభకు ప్రజలే కరువయ్యారు.

అధికారులు గ్రామ స్థాయి అధికారులు అవగాహన : కల్పించడంలో విఫలమయ్యారు

అధికారులపై తిరగపడ్డ లబ్దిదారులు మంగళవారం గాండ్లపెంట మండలంలోని జీనులకుంట పంచాయితీలో రంగారెడ్డి పక్కిరమ్మలు ఈవోఆర్డీ ఆనందయ్యపై మేము అర్హులము కామా.. అంటూ ఎదురు తిరగారు. గత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మూడు సంవత్సరాలుగా పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకోగా వారికి పించన్ రాకపోవడంతో ప్రభుత్వం గుర్తింపుగా ఇచ్చినటువంటి ఆధార్ కార్డును అధికారుల ముందు వేసి ముము అర్హులమా కామా అంటూ అధికారులను నిలదీశారు.అధికార పార్టీ నాయకులు తొత్తులా అంటూ వారితో వాదానికి దిగారు. అయితే మీ సమస్యను పరిష్కరిస్తామంటూ అధికారులు చెప్పి బయలుదేరి వచ్చారు. ఈ కార్యమ్రానికి ప్రజలు హాజరు కాకపోవడంతో అధికారులు హావాక్కయ్యారు. దీన్ని బట్టి ఆలోచిస్తే ప్రభుత్వ అధికారులు ఎంతమటుకు వారి వృత్తి నిర్వహణను చేపడుతున్నారో అర్థమవుతోంది.

గుండెపోటుతో యువకుడు మృతి



గుండెపోటుతో మృతివాత పడ్డ లక్ష్మిపతి

నల్లచెరువు, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో లక్ష్మి పతి (32) అనే యువకుడు సోమవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. సోమవారం గుండె నొప్పి రావడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం బెంగళూరు ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్ప టికే మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించడం జరిగింది. మృతుడు శౌరవృత్తి చేసుకుంటూ కుటుంబ సభ్యులను పోషిస్తుండేవాడు. మృతునికి భార్య, కుమారుడు, తల్లిదండ్రి ఉన్నారు. లక్ష్మిపతి మృతితో కుటుంబం వీధిన పడినట్లు అయింది. మృతునికి చంద్రన్న బీమా చేసినట్లు వెలుగు సిబ్బంది తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారవేదిక జన్మభూమి- మావూరు



జన్మభూమి కార్య క్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

అమరాపురం, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామంలో జన్మభూమి మావూరు కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కరియమ్మ, నాగప్ప అధ్యక్షతన ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో రామారావు, జెడ్పీటీసీ నరసింహా మూర్తి మాట్లాడుతూ జన్మభూమి- మావూరు కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కార వేదిక అని పేర్కొన్నారు. ప్రజల తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకోస్తే తక్షణం పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం ఐదవ విడత జన్మభూమి కార్య క్రమంలో మంజూరు చేసిన రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా ప్రజలుర తమ సమస్యలను జన్మభూమి దృష్టికి తీసుకోస్తే అక్కడే పరిష్కరిస్తామని.. ఒక వేళ పరిష్కారం కాని సమస్యలను అర్జీలు సేకరించి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. అర్హులైన ప్రతి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందించడవే ప్రభుత్వ ధ్యేయమన్నారు. విద్యపై ఎంఈవో సత్యనారాయణ, మరుగుదొడ్ల, తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఏ మల్లికార్జున, ఐకేపీ ఏపీయం ముత్యాలప్ప, విద్యుత్‌పైన ఏఈ సిద్ధేశ్వర, వ్యవసాయంపై ఏఈవో నరసింహామూర్తి, శాంతి భద్రతలతపై ఎస్ఐ వెంకటస్వామి, రెవిన్యూ వ్యవస్థపై తహాశీల్దార్ ఓబయ్య, ఆయా శాఖ ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు. ప్రజలు సమస్యలకు సంబంధించిన అర్జీలను పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ శివరుద్రప్ప, మడకశిర వక్క, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి సంఘం అధ్యక్షులు ఉగ్ర నరసింహా, కృష్ణమూర్తి, ఎంపీటీసీ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో నిరసన తెలిపిన రైతులు

అమడగూరు, జనవరి 2, ప్రభాతవార్తః

మండలంలోని పూలకుంటపల్లి పంచాయితీలో మంగళవారం జరిగిన జన్మ భూమి-మా ఊరు కార్యక్రమంలో గ్రామంలోని కొంత మంది రైతులు ఇన్‌పుట్ సబ్సిడీ తమ ఖాతాల్లోకి జమ కాలేదని నిరసన తెలిపారు. తహాశీల్దార్ సుబ్బలక్ష్మమ్మ, ఎంపిడిఓ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు తహ శీల్దార్‌ను అడిగారు. ఈ సమస్య విషయమై కదిరి ఆర్డీఓకు చర వాణి ద్వారా సంప్రదించగా అందరికి న్యాయం చేస్తామని త్వరలోనే మీ ఖాతాల్లోకి డబ్బులు వచ్చే చూస్తామని కొంత సమయం పడుతుందని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. పై అధికారులు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపే దలకు అందుతున్నాయా లేదా? అని వారి కష్ట సుఖాలను తెలుసుకోవడానికి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జన్మభూ మి కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాంతమ్మ, రామానాయక్, వ్యవసాయాధికారి కవితారాణి, హౌసింగ్ ఏఈ రాజేష్‌కుమార్‌రెడ్డి, స్పెషలాఫీసర్ రామసు బ్బారెడ్డి, రమణారెడ్డి, వైద్యాధి కారులు, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శులు, ఐసీడిఎస్ సిబ్బంది, ఎన్ఆర్‌జీ ఎస్ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం వార్త

బ్రహ్మసముద్రం, కుందుర్పి, శెట్టూరు, కంబదూరు, బెళుగుప్ప

జన్మభూమి మా ఊరు సంక్షేమ పథకాల అమలుతీరులో అసంతృప్తి

కుందుర్పి, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు భారీ అసంతృప్తికి దారితీసింది. సంక్షేమ పథకాల ఎంపిక, అమలు చేయు విధానం అనర్హులు లబ్దిపొందినారని, అందులో నిరుపేదలైన టీడీపీ నాయకులు లబ్దిపొంది ఉంటే సంతోషించి ఉండేవారమని ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీలో జరిగిన జాప్యానికి భారీగా నష్టపోయారని, అప్పులు చేసి వడ్డీలు పాలయ్యారని వైసీపీ నాయకులు బొమ్మలింగప్ప, బీసీ సోమప్ప, రాముడు, వైఎస్ సర్పంచ్ ఖాశీం, గొల్ల శివన్న, చిన్నప్ప, భారీ సంఖ్యలో నష్టపోయిన లబ్దిదారులు, అధికారులు టీడీపీ నాయకులను నిర్భంధించి రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టడం జరిగింది. చర్చానంతరం సభ ప్రారంభమైంది. సభలో ప్రోటోకాల్ పాటించకుండా వైఎస్ సర్పంచ్ ఖాశీంను వేదికపైకి ఆహ్వానించకపోవడంతో బొమ్మలింగప్ప జోక్యం చేసుకొని ఆగ్రహం వ్యక్తంచేశారు. తహసీల్దార్ ఎంకే రమేషన్ స్పందించి వైస్ సర్పంచ్ వేదికపైకి ఆహ్వానించారు. ఏఓ మధుబాబు మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, వాతావరణ బీమా, ఆన్‌లైన్‌లో జరుగుతున్న ఇబ్బందులను లబ్దిదారులకు వివరించగా వారు సంతృప్తి చెందక ఆందోళనకు దిగారు. ఎన్‌టీఆర్ గృహాలు 26మంజూరు కాగా.. టీడీపీ నాయకులే పంచుకోవడం దారుణమని బొమ్మలింగప్ప ఆగ్రహం వ్యక్తంచేశారు. సభా కార్యక్రమాలన్నీ గందరగోళంలోనే జరిగాయి. ఎమ్మెల్యే చౌదరి ఆలస్యంగా రావడంతో జరిగిన విషయాలను తెలుసుకొని అర్హులైన వారికి న్యాయం చేస్తామని ఎవరూ బాధపడనవసరం లేదని సర్దిచెప్పారు. సంక్రాంతి కానుకను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆరాధ్య, జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ దీనమ్మ, వైస్ ఎంపీపీ రవి, ఎంపీటీసీ బసవరాజు, సర్పంచు లక్ష్మీదేవమ్మ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి మాట్లాడుతున్న దృశ్యం

నిరసనలు,నిలదీతలతో ప్రారంభమైన "జన్మభూమి"

కళ్యాణదుర్గం, జనవరి 2 ప్రభాతవార్త

జన్మభూమిని పండుగలాగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశిస్తే తొలిరోజు జన్మభూమి కార్యక్రమాలు నిరసనలు, నిలదీత మద్య ప్రజలు తమకు సంక్షేమ పథకాలు అందడం లేదని అధికారులును, ప్రజా ప్రతినిధులను నిలదీసిన సంఘటనలు నియోజకవర్గంలోని పలు మండలాల్లో చోటు చేసుకున్నాయి. గోళ్ల గ్రామంలో రేషన్‌కార్డుకు బియ్యం రావడం లేదని కొందరు అరోపించారు. కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో జన్మభూమి కార్యక్రమాన్ని వైకాపా బొమ్మలింగ అధ్వర్యంలో పంటనష్టపరిహారం, ఇండ్లు, రుణమాఫీ, ఉపాధి బిల్లులు మంజూరు కావడం లేదని నిలదీయడంతో కాసేపు రసాభాసగా సాగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జడ్‌పిటిసి సభ్యుడు మల్లికార్జున ప్రజలకు వివరించే ప్రయత్నం చేసారు. కాగా బెళుగుప్ప మండలంలోని రామసాగరం, జీడిపల్లి గ్రామాల్లో కూడా వితంతు పెన్షన్ కోసం నాలుగు సంవత్సరాల నుండి అన్‌లైన్‌తో పాటు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న వారు లేరని లక్ష్మిదేవి, పడిపోయిన ఇంటికి కొత్తఇల్లు మంజూరు చేయాలని వేడుకున్నా స్పందించన వారు లేరని సుభ్రద్దమ్మ అనే మహిళలు నిలదీసారు.

పోయిన జన్మభూమిలో సమస్యలు ఇప్పటి నేరవేర్చలేదు



తాగునీటి సమస్యపై నాయకులను నిలదీసిన గ్రామ వాసి

కంబదూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని.. పోయిన జన్మభూమి కార్య క్రమంలో గ్రామస్తులు అధికారులకు, నాయకులు తెలియజేసినా సమస్యల ఇంత వరకు పరిష్కరించలేదని నారాయణ అనే గ్రామ వాసి మంగళవారం జరిగిన జన్మభూమి కార్య క్రమంలో నిలదీశారు. గ్రామలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని.. దీంతో ప్రజలు తోటలకు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారని.. ఈసమస్యలు ఎన్నో మార్లు అధికారులకు, నాయకులకు తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలు మాకు అక్కర లేదు కానీ.. తాగునీటి సమస్య పరిష్కరించాలని జన్మభూమి కార్య క్రమంలో ఆయన వేడుకున్నాడు. అంతలోనే ఎస్ఐ నరసింహులు, పోలీసులు స్టేజ్ దగ్గరకు వచ్చి తిప్పేపల్లి గ్రామ వాసులను ప్రక్కకు పంపారు. అర్జీల రూపకంగా సమస్యలను అధికారులకు తెలియజేయాలని పోలీసులు, గ్రామస్తులకు తెలియజేశారు.

సంక్షేమం, సంతృప్తిపై విద్యార్థులు ర్యాలీ

కంబదూరు, జనవరి 2 ప్రభాతవార్త

ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులు, వార్డన్లు రాజు, విజయ్‌లు ఆధ్వర్యంలో సంక్షేమం, సంతృప్తి అనే అంశాలపై మంగళవారం విద్యార్థులు పూరవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఇప్పుడు ఉన్న మంత్రులు, అధికారులు అనాడు హాస్టల్లో చదువుకుని ఈ స్థాయికి వచ్చారని వారు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ హాస్టల్స్‌లో అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు.



విద్యార్థుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తాం

-జడ్‌పి వైఎస్ ఛైర్మన్ సుభాషిణమ్మ

బెళుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామసాగరం, జీడిపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు 5వ వ విడత కార్యక్రమంలో జడ్‌పి వైఎస్ ఛైర్మన్ సుభాషిణమ్మ పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం అందజేస్తు సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తామన్నారు. ఈ సందర్భగా అయా గ్రామాల్లోని జన్మభూమి సభల్లో అమె ప్రసంగిస్తూ పెన్షన్, రేషన్‌కార్డులు,ఇండ్లు, డ్రిప్ సౌకర్యం, సబ్సిడీ విత్తనాలు, సాగునీరు, తాగునీరు, మొదలైనవన్నీ ప్రజలకు అందిస్తామన్నారు. కొంత మంది తమకు పెన్షన్ రాలేదని రామసాగరంలో లక్ష్మిదేవి అనే మహిళ ఐదుసార్లు అన్‌లైన్‌లోనూ, అధికారులకు ధరఖాస్తు చేసుకున్నా తనకు వితంతు పెన్షన్ మంజూరు కాలేదని అధికారులపై అగ్రహం వ్యక్తం చేసారు. అదే గ్రామానికి చెందిన సుభద్రమ్మ ఇల్లు పడిపోతే కొత్త ఇల్లు మంజూరు చేయాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్నవారు లేరని వాపోయారు. 33 మహిళా సంఘాలకు రూ.6లక్షల వడ్డీలేని రుణ మాఫీ పత్రాలు వెలుగు అధికారి నాగేంద్రప్ప అందజేసారు. జీడిపల్లి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించాలని మహిళలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మంజూరు చేయడం లేదెందుకని అధికారులపై మండిపడ్డారు. తమ గ్రామం జీడిపల్లి రిజర్వాయరుల కారణంగా కొత్త గ్రామాన్ని నిర్మించాలని వేడుకుంటున్నా పట్టించుకున్న నాథులు లేరని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుపతమ్మ, ప్రత్యేక అధికారి భాస్కర్‌రావు,తహసిల్దార్ వెంకటచలపతి, సుధామణి, నాగస్వామి, మండల అదికారులు, టిడిపి నాయకులు ఉమమహేశ్వరనాయుడు, వెంకటనాయుడు, ఎంపిటిసి ఎర్రాగౌడు,మల్లి, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమఫలాలు అందించండి యువనేత మారుతిచౌదరి



సంక్రాంతి కానుకలను పంపిణి చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 02 ప్రభాతవార్త,

పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమఫలాలు అందించాలని యువనేత మారుతిచౌదరి అన్నారు.జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బాగంగా మంగళవారం రాయలప్పదొడ్డి గ్రామ పంఛాయితీలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన యువనేత ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు.అనంతరం అయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమంకోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పటికీ కట్టూబడి ఉంటుందని అన్నారు.ప్రతి సంవత్సరం సంక్రాంతికి ఇంటిల్లపాది సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తెదేపా ప్రభుత్వం ప్రతి సంవత్సరం కానుకలను అందిస్తుందని అన్నారు.ప్రజలు తమకు అందాల్సిన సంక్షేమఫలాలకోసం అర్జీరూపంలో అందించాలని అన్నారు.అదికారులు ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా విధులను ప్రజలకు అందించాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలొ యంఅర్ఓ వెంకటశేశు,యూఓఅర్‌డి అదినారాయణ,సర్పంచ్,యంపీటీసి,మండలకన్వినర్ శ్రీరాములు,మంజునాథచౌదరి,సర్పంచ్ తిమ్మప్ప,అన్నిశాకలకు చెందిన అదికారులు పాల్గొన్నారు

తీటకల్లులో జనంలేని జన్మభూమి మా ఊరు

-అదికారులతోనే ముగించిన కార్యక్రమం -పంటనష్ట పరిహారం అందనందుకే ప్రజలు లేరంటున్న గ్రామస్తులు -సంక్షేమఫలాలు సరిగా అందడంలేదని అవేదన

బ్రహ్మసముద్రం జనవరి 02 ప్రభాతవార్త,

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమానికి స్పందన కరువయింది.జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బాగంగా మంగళవారం తీటకల్లు గ్రామ పంఛాయితీలొ యంపీడీఓ వెంకటేశ్వ రావు అధ్వర్యంలొ నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి అదికారులు తప్పా ప్రజలు పెద్దగా రాకపోవడంపై పలుఅనుమానాలు వ్యక్తమౌతున్నాయి. గ్రామాలలొ రైతులకు పంటనష్ట పరిహారం అందించడంలో అదికారులు విఫలమైయ్యారని గత జన్మభూమి కార్యక్రమంలొ అందించిన వినతులను పరిష్కరించకుండా కాలయాపన చేయడానికి వస్తున్నారని ప్రజలనుండి విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామాలలొ సంక్షేమఫలాలు అదికారపార్టీ నాయకులకు మాత్రమే అందుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తూతూ మంత్రంగా జనంలేని జన్మభూమిని అదికారులు ముగించారు.



జన్మభూమి కార్యక్రమంలో అదికారులు తప్పా ప్రజలు లేని దృశ్యం

16 బంగారు పథకాలు సాధించిన విధ్యార్ధులు



పథకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాయదుర్గం జనవరి 02(ప్రభాతవార్త:

డీ హిరేహాళ్ మండలం కాదలూరు గ్రామ పాఠశాల విద్యార్థులు 16 బంగారు పథకాలు సాధించారు. 2017 డిసెంబరు 24,25 తేదిల్లో బెంగుళూరులో జరిగిన దక్షణభారత యోగాసన ఛాంపియన్‌షిప్ పోటోల్లో ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనపరిచి 16 బంగారు పథకాలతోపాటు మూడు రజిత పథకాలను సాధించి, అనంతపురం జిల్లాకే తలమానికగా నిలచారు. దీంతో కాదలూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు హేమంత్‌రాజును మంగళవారం గ్రామస్తులు ఘనంగా పూలమాలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయదుర్గం వార్త

రాయదుర్గం రూరల్, డి.హీరేహాల్, బొమ్మనహాల్, కణేకల్లు, గుమ్మఘట్ట

బెణేకల్లు,బ్రహ్మాసముద్రం గ్రామాల్లో జన్మభూమి మాఊరు

కణేకల్లు,జనవరి2(ప్రభాతవార్త,కణేకల్లు

మండలంలోని బెణేకల్లు,బ్రహ్మాసముద్రం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు హాజరైయ్యారు.బ్రహ్మాసముద్రం గ్రామంలో ఎం.పి.డి.ఓ రహినాబేగం,బెణేకల్లు లో తహసిల్దార్ వాణిశ్రీ లు రెండు బృందాలుగా ఈ కార్యక్రమం నిర్వహించారు.బెణేకల్లులో రేషన్‌కార్డులు,ఇళ్లస్దలాలు,తదితర వాటికోసం 12 సమస్యలు పై అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. అలాగే బ్రహ్మాసముద్రం లో రేషన్,ఇళ్లస్దలాలు,తదితర వాటికోసం 43 అర్జీలు వచ్చాయని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ రామారావ్,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసిల్దార్

జన్మభూమిలో వెల్లువెత్తిన సమస్యలు

గుమ్మగట్ట జనవరి 2 (ప్రభాతవార్త

మండలంలోని నేత్రపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచు అధ్యక్షతన జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞచేయించారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే ఆటపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుండి ఇళ్ళ నిర్మాణంకోసం 18 అర్జీలు, పెన్షన్లుకోసం2, ల్యాండ్‌కోసం ఒక్కరు, విద్యుత్ స్థంభాలను మార్చుటకు 02 అర్జీలు అందినట్లు ఎంపీడీఓ మునియప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాలయ్య మాజీ ఎంపీపీ గిరిమల్లప్ప, ఎస్ఐ రాఘవేంద్ర చేతుల మీదుగా చంద్రన్న కానుల కిట్‌ను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మారెమ్మపల్లిలో జన్మభూమి-మాఊరు:

మండలంలోని మారెమ్మపల్లి గ్రామంలో సర్పంచు లక్ష్మీదేవి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీనివాసులుకు ఇంటి పట్టాలకోసం రెండు, హౌసింగ్‌కోసం ఐదు, బియ్యంకార్డులకోసం రెండు అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్‌ఖాన్ డిటీ గురుప్రసాద్, ఏపీఓ వెంకటేష్‌నాయక్, వెటర్నటీ డాక్టర్ నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

గుమ్మగట్ట మండల కేంద్రంలో సర్పంచ్ మారెక్క అధ్యక్షతన చంద్రన్న కానుకలు అందించారు ఈ కార్యక్రమంలో గిరిమల్లప్ప, శంబుమూర్తి, పీడీ వన్నూరప్ప,తదితరులు పాల్గొన్నారు.

యం.డి. ఫారుఖ్ హత్య కేసును సిబిఐకు అప్పగించాలి

అనంతపురం ముస్లిమ్ జాయింట్ యాక్షన్ కమిటి డిమాండ్

అనంతపురం జనవరి 02 (ప్రభాతవార్త ప్రతినిధి :



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఇటీవల మహజన్ యం.డి. ఫారుఖ్ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం గర్జించింది. ఇదే సందర్భములో రాష్ట్ర ప్రభుత్వం నేడు మణిరత్నం ఆనే సైకో హత్య చేశాడని దినపత్రికలలో వచ్చింది. అందువలన ముస్లిమ్ జాయింట్ యాక్షన్ కమిటి అనంతపురం వారు ఈ కేసును సిబిఐకు అప్పగించి వాస్తవాలను వెలికి తీయాలని డిమాండ్ చేస్తోంది. ఇదే సందర్భము గురైన మాజన్ యండి ఫారుఖ్ కుటుంబానికి 25లక్షల రూపాలయ నష్టపరిహారంతో పాటు ఇల్లు, పెన్షన్, వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వాలని కోరుతూ ఈ నెల4న ఈద్గా మసీదు నుండి భారీ ఎత్తున టవర్‌క్లాక్ మీదుగా కలెక్టరేట్‌కు వద్దకు వెళ్ళి కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌నాయకుడు దాదాగాంధీ, అనంతపురం వైఎస్‌ఆర్‌సిపి సమన్వయకర్త నదీమ్ అహ్మద్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ప్రభాకర్, మల్లికార్జున,బాలపెద్దన్న మాలన ముద్దసీర ఖాష్మీ, మాలన జాఫర్, తెలుగుదేశం నాయకులు కలీముల్లాఖాన్, అబ్దుల్ రజాక్, ముస్లిమ్ నాయకులు షెక్షావలి,జమీర్, ఎఐటియుసీ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు. అదాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్, బంగారు భాషా తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం మున్సిపాలిటి ఫరిధిలోని 4 వార్డులందు జన్మభూమి

రాయదుర్గం టౌన్ జనవరి 2 (ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపాలిటి ఫరిధిలోని 4వార్డులందు జన్మభూమి మాఊరు కార్యమ్రం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమా నికి వార్డు కౌన్సిలర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యమ్రంలో వార్డులో జరిగిన అభివృద్ధి పనుల గురించి ప్రభుత్వ పథకాలు గురించి మంజూరు అయిన కోత్త రేషన్ కార్డులు, పెన్షన్ త్వరలో అందజేస్తానని కౌన్సిలర్లు నాగమణి, ఆరుడప్ప తదితర కౌన్సిలర్లు తెలిపారు. ముందు స్థలం ఉన్న వారికి ఇల్లు మంజూరు చెస్తామని, ప్రభుత్వం ప్రజలు అందరికి పథకాలు అందేలా చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగా ఎస్సి, బి సి, మైనారిటి వారికి కళ్యాణ మస్తూ పథకం ఈ రోజు నుండి విడుదల అయిందని 35000 నుండి 50000 వరకు వధువుకు పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం 30 వ వార్డు కౌన్సిలర్ భోళె నాగమణ తెలిపారు. నారచంద్ర బాబు నాయుడు గారు రాష్ట్ర ప్రజలు అంతా బాగాండులని అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని ఇందులో భాగంగా ఎన్.టిర్ ఇల్లు, సి.సి రోడ్లు, డ్రైనేజ్‌లు, మరుగుదొడ్డు, మొక్కల పెంపకం వ ంటి కార్యమాలు జరుగుతు న్నాయని మున్సిపాల్ ఛైరపర్సన్ ముదిగల్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపాల్ కమీషనర్ ఎమ్. కృష్ణ సంభదిత అధికారులు మున్సిపాల్ వైస్ చైర్మెన్ గాజుల వేంకటేశులు మాజి వైస్ చైర్మెన్ కద్దుపుడి మాబు తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మైనారిటిలకు అన్యాయం

రాయదుర్గం టౌన్ జనవరి 2 (ప్రభాతవార్త

రాష్ట్రంలో మైనారిటిలను విస్మరించి పాలన సాగుతుందని వారి కోసం పథకాలు, పథకాలు మంజురులో కాని, పదవుల్లో కాని ఎక్కడ అవకాసం ఇవ్వలేదని జిల్లా వై.ఎస్. ఆర్ మైనారిటి నాయకుడు దాదా ఖలందర్ ఆరోపించారు. రాయదుర్గం పట్టణంలోని వై.ఎస్. ఆర్ కార్యలయంలో విలేకర్ల సమావేశంల్లో మాట్లడుతూ రాయదుర్గం పట్టణంలో 3 వార్డుల్లో వై.ఎస్. ఆర్ పార్టీ వార్డుల్లో ఉన్నామని ఈ వార్డుల్లో ఎక్కువ శాతం మైనారిటిలే ఉన్నామని ఈ వార్డుల్లో మూడెళ్ల కాలంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకొలేదు. బళ్ళారి రోడ్డ నందు గల మసీదుకు 40 లక్షలు మంజూరు చేస్తానని ముడెళ్ళ గడిచిన ఇంత వరకు నిధులు మంజూరు చెయ్యలేదు. ఈ సమావేశంల్లో కౌన్సిలర్ సర్మాస్, రహిమాన్,పట్టణమైనారిటి నాయకుడు చాంద్‌బాషా, కోఫ్షన్‌సభ్యుదు దిలావర్ బాషా, వై.ఎస్.ఆర్ జె.ఎస్సి.నాయకుడు మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరుకు 67 అర్జీలు

రాయదుర్గంరూరల్ (ప్రభాతవార్త:

రాయదుర్గం మండలంలోని వడ్రవన్నూరు, కొంతనపల్లి గ్రామాల్లో మంగళవారం తహశీల్దార్ నాగరాజు, ఎంపడీఓ, చిట్రా శ్రీనివాసులు, ప్రత్యేక అధికారి మద్దిలేటిల సమక్షంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ప్రజల నుండి 67 అర్జీలు వచ్చాయి.కొంతనపల్లి గ్రామంలో సర్పంచ్ హనుమంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజలనుండి వివిధ సమస్యలపై 45 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వడ్రవన్నూరు గ్రామంలో సర్పంచు పద్మావతి అధ్యక్షతన జరిగిన సభలో 22 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు రాజశేఖర్ అంజీ లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించామని, ఇంకా గ్రామాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు.

మహిళా పోలీస్ వాలెంటీర్ల తో ఎస్.ఐ సమావేశం

కణేకల్లు,జనవరి2(ప్రభాతవార్త,కణేకల్లు

మండల మహిళా పోలీస్‌వాలెంటీర్లతో కణేకల్లు ఎస్.ఐ రామారావ్ మంగళవారం సమావేశం ఎర్పాటు చేసారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు,తది తర వివరాలు అడిగి తెలుసుకు న్నారు.అనంతరం కణేకల్లు క్రాసింగ్‌లో వాహానాలు తనిఖీ చేపట్టారు.తనిఖీలో భాగంగా రోడ్డుబద్రత కు సంభందించి పంచసూత్రాలు వారికి వివరించారు.నియమాలు పాటించని వారికి జరిమానాలు విదించారు.



మహిళా పోలీస్ వాలెంటీర్లతో సమావేశం

నగరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ ప్రభాకర చౌదరి మేయర్ స్వరూప తదితరులు







ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

-జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,కదిరి ఇన్‌చార్జ్ కందికుంట


కార్యక్రమంలో మాట్లాడుతున్న కందికుంట

తలుపుల,జనవరి02,ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమవే మన ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కదిరి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రోజు ఉడమలకుర్తి పంచాయితీలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే అదికారులు వచ్చి సమస్యలు పరిష్కరించే విదంగా ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. జన్మభూమి సదస్సుల ద్వారా ప్రజలు తమ సమ సమస్యలను అదికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించబడుతాయని తెలిపారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో గర్బవతులకు ఆసుపత్రులలో కాన్పులు చేస్తూ కొంత ఆర్థిక సహాయంతో పాటు ఆరోగ్యకిట్టు పంపిణి చేస్తున్నారు.ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్‌లు చేయిస్తున్నాడు. ఆడపడుచుల కోసండాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ మన నియోజకవర్గంలో 47,807 మందికి డాక్రారుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబునాయుడు గారికే దక్కుతుందని తెలియచేశారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా చంద్రన్నభీమా ప్రవేశపెట్టి ఒక్కొక్క కార్మికుడికి 5లక్షలు పరిహారం చెల్లిస్తున్నదని తెలియచేశారు. ఎస్సీఎస్టీ,బిసి, మైనార్టిల సంక్షేమం కోసం పాటుపడుతూ కాపు,బలిజ, తెలగ ఒంటరి కులాల సంక్షేమం కోసం పాటు పడు తోందని పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కాల్వలకు నీటిని వదిలి రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే చంద్రబాబు లక్షమని, వివిద కారణాలతో రుణమాఫీ కాని రైతులకు కూడా వర్తించేలా నేడు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయ కులు మార్కెట్‌యార్డ్ చైర్మన్ రామక్రిష్ణారెడ్డి, కులశేఖర్ రెడ్డి, ఎద్దులగోపాల్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, భార్గవరెడ్డి, జయచంద్ర,మహేష్, వభుముబారక్, రామాంజులు, రఘు,రాజా, అదికారులు స్పెషలాపీసర్ మల్లేశ్వరావు, ఎంపిడిఓ పోలప్ప తహాశిల్దార్ శివయ్య,వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరించిన చీఫ్ విప్ పయ్యావుల

-ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలల సమస్యలపై ఆరా


నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్, ఏపీటీఎఫ్ నాయకులు

ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ ఆవిష్కరించారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన క్యాలెండర్లను ఆవిష్కరించి ఏపీటీఎఫ్ నాయకులతో సమావేశమై పాఠశాలల సమస్యలపై ఆరా తీశారు. తరగతి గదుల కొరత, తాగునీరు, మరుగుదొడ్ల సమస్య, డిజిటల్ తరగతులు ఏర్పాటు తదితర అంశాలపై వారితో చర్చించారు. పాఠశాలల్లో సమస్యలపై ఒక నివేదిక తయారు చేయాలని అప్పుడు వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి వీలుంటుందని సూచించారు. సీపీఎస్ విధానం రద్దు చేయడం ఎంతో అవసరమని ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి హనుమప్ప, మండలశాఖ గౌరవాధ్యక్షుడు తంబన్న, అధ్యక్షుడు కిషోర్, ప్రధాన కార్యదర్శి సలీమ్‌బాషా, రాష్ట్ర కౌన్సిలర్ భాస్కర్, జిల్లా కౌన్సిలర్లు నాగేంద్ర, భువనేశ్వరచౌదరి, ఎర్రప్ప, మనోహర్, దాదాఖలంధర్, విడపనకల్లు మండలశాఖ అధ్యక్షుడు మహేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు ఎర్రప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

-ఎమ్మెల్యే జితేంద్రగౌడ్


జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

గుత్తిరూరల్,జనవరి 2 ప్రభాతవార్త ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రం ప్రభుత్వం జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రజాపురం గ్రామంలో ఐదవ విడత జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో రచ్చకట్టపై నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ అధికారులను అన్ని గ్రామాలకు పంపించి.. ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తునా మ్నన్నారు. ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించుకోవాలని.. పింఛన్లు, రేషన్‌కార్డుల, జాబ్‌కార్డుల, రైతులకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ తదితర సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమానికి వచ్చి పరిష్కరించుకోవాలని.. కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పనిలేదని ప్రజలకు సూచించారు. అనంతరం డ్వాక్రా మహిళల అభివృద్ధి చెందడానికి మంజూరు అయిన రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రయ్య, ఎంపీటీసీ శంకర్, సర్పంచులు, తహశీల్దార్ విజయకుమారి, ఎంపీడీవో జలజాక్షి, ఈవోఆర్డీ శశికళ, ఆర్అండ్‌బి, పంచాయతీ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

సర్వజన పండుగ జన్మభూమి- మావూరు

- స్వగ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాలి


చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉన్నం

శెట్టూరు, జనవరి 2 ప్రభాతవార్త ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తలపెట్టిన ఐదవ విడత జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని శెట్టూరు మండలంలో యాటకల్లు, ఐదుకల్లు గ్రామాల్లో నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో భాగంగా అర్హులైన లబ్దిదారులను ప్రత్యేకంగా కలిసి.. అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని శెట్టూరు మండలంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి హాజరైయ్యారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ కవితా గురుప్రసాద్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో పేద ప్రజలకు నూతనంగా పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు మంజూరు అయిన లబ్దిదారులకు మండల వ్యాప్తంగా అర్హులైన లబ్దిదారులందరికి జన్మభూమి సభవేదికలో అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పక్కా ఇళ్లు మంజూరులో, రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ లాంటి పథకాలు ప్రజలకు సక్రమంగా అందలేని విమర్శలు ఉన్నాయని.. వాటి కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికి రాష్ట్ర ప్రజల కష్టాలను ముఖ్యమంత్రతి గమనించి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని.. ఇలాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో ఉండటంతో ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అలాగే యాటకల్లు, ఐదుకల్లు గ్రామాలకు చెందిన రైతుల వద్ద నుంచి ఎక్కువ శాతం పింఛన్లు, రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ సంబంధించిన సమస్యలపై రెండు గ్రామాలకు సంబంధించిన 50 అర్జీలను మండల అధికారులు తహశీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీవో రామచంద్రకు సిపార్సు చేశారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం యాటకల్లు గ్రామంలో ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి చేతుల మీదుగా నూతనంగా మంజూరు అయిన రేషన్‌కార్డులు, జాబ్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానులకను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజినేయులు, ఎంపీటీసీ జయమ్మ, డీలర్ మారుతి, ప్రధాన కార్యదర్శి రంగప్ప, సీనియర్ నాయకులు రామరాజు, మాజీ కన్వీనర్ టిఆర్. తిప్పేస్వామి, బిసిసెల్ అధ్యక్షులు నగేష్, కన్వీనర్ తిప్పారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

"దుర్గం" చెరువులకు నీరు నింపకపోతే పోటీ నుండి టిడిపి తప్పుకోవాలి

-2019ఎన్నికల్లో ఉట్టి కొట్టేది కాంగ్రెస్సే -పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి


సమావేశంలో ప్రసంగిస్తున్న పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి

కళ్యాణదుర్గం జనవరి 2 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎన్నికలలోగా జీడిపల్లి రిజర్వాయరు నుండి కళ్యాణదుర్గం 130 చెరువులకు తామే నీరు నింపుతామని గొప్పగా ప్రచారం చేసుకున్నారని, అ పనిచేయక పోతే కళ్యాణధుర్గం నుండి టిడిపి ఎన్నికల పోటీ నుండి విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి డిమాండ్ చేసారు. నూతన సం॥రం సందర్భంగా ప్రతిఏటా నిర్వహించే అనవాయితీ మేరకు స్థానిక కళ్యాణ్‌భవన్ కాంగ్రెస్ పార్టీ సమావేశ భవనంలో పిసిసి సభ్యులు సుధీర్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా రఘువీరారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రంలో 1100 ఎకరాలను పరిశ్రమల కోసం భూమిని సేకరించి ఉంచామని, నాలుగేళ్ల పాలనలో ఒక పరిశ్రమను కూడా ఏర్పాటు చేయలేదని, ఎన్నికల్లోగా పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు.ఇందిరమ్మ రాజ్యం-ఇంటింటి సౌభాగ్యం కార్యక్రమంలో భాగంగా 73 గ్రామపంచాయతీలలో పర్యటించినపుడు 59వేల అర్జీలను ఇచ్చారని అధికారపార్టీ పాలన పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, అర్హతలు ఉన్నా పెన్షన్, రేషన్‌కార్డు, పంటనష్టపరిహారం, పక్కాగృహం, రుణమాఫీ, ఉపాధి హామీ కూలి బిల్లులు రాక పేదలు అవస్థలు పడుతున్నారని, జన్మభూమి కమిటీలకు అధికారాన్ని అప్పగించి, పచ్చచొక్కాలకు సంక్షేమ పథకాలు పరిమితం చేయడంతో నిజమైన లబ్దిదారులకు పథకాలు అందడం లేదని మండిపడ్డారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలన్నీ అయా మండల తహసిల్దార్లు, ఎంపిడిఓలకు అందజేసి, జన్మభూమిలో పరిష్కారం చూపాలని కోరామని, జిల్లా కలెక్టర్ కూడా నివేదించిన నేపథ్యంలో తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని,అయితే అధికారపార్టీ దిక్కుమాలిన కమిటీలు సహకరించవని ఎద్దేవా చేసారు. అందుకే అర్హత ఉన్న లబ్దిదారులతో కలసి అయా గ్రామాల, మండల కాంగ్రెస్ నాయకులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రశ్నించి, లబ్దిదారులకు ప్రజాస్వామ్యపద్దతుల్లో న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. తాను గ్రామాల్లో పర్యటించినపుడు కాంగ్రెస్ శ్రేణుల్లోనూ, సానుబూతిపరుల్లోనూ ఎంతో అత్మవిశా ్వసం, నమ్మకం కనిపించందని, పార్టీకి సానుకూల పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని, అందువల్ల భావోద్వేగాలతోనో, రాజకీయ కారణాలతోనూ పార్టీలు మారిన వారందరినీ పార్టీలోకి తిరిగి రావాలని అహ్వానిస్తున్నామని, అందరం కలసికట్టుగా పనిచేసి, ప్రజాజీవితంలో ప్రజల కోసం పాటుపడదామని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో ఉట్టికొట్టేది కాంగ్రెస్సేనంటూ హర్షధ్వనాల మధ్య పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తారని, తమకు పోటీగా ఎన్ని పార్టీలు పోటీలో ఉన్నా 51శాతం ఓట్లు కాంగ్రెస్‌పార్టీకి వస్తే చాలని, విజయం తథ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ పాలన పట్ల అసంతృప్తిగా ఉన్న అ పార్టీ సానుబూతివరులు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు నమ్మకం పెరుగుతోందని, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, పేదల రాజ్యం కోసం పార్టీ పనిచేస్తుందన్నారు. రానున్న మూడు,నాలుగు నెలల్లో హంగు,అర్భాటాలు లేకుండా ప్రతి గ్రామాన్ని సందర్శిస్తామని ప్రజలతో మమేకం అవుతానన్నారు. సమావేశానికి ముందు కార్యకర్తలు, గ్రామీణ స్థాయి నాయకులు ప్రసంగిస్తూ చూపిన ఉత్సాహం, పార్టీ పట్ల తమకున్న నిజాయితీ, నిబద్ధత ప్రసంగాలు కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఎలాగైనా రానున్న ఎన్నికల్లో సమర్థతకు మారుపేరుగా నిలిచి కళ్యాణదుర్గంలో సుమారు రూ.2,500 కోట్లతో వెనుకబాటు రూపురేఖలు మార్చి,అభివృది ఎలా చేయాలో చేసి చూపించారని తమ నాయకుడు రఘువీరారెడ్డికి వెన్నంటి నిలిచి సైనికుల్లా పోరాడుతామని చేసిన ప్రసంగాలు కేరింతలు కొట్టించాయి.అనంతరం కొత్త సం॥రం కేక్‌ను కట్ చేసి, కార్యకర్తలకు, ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బాలా నరేంద్రకుమార్, మండల కన్వీనర్ పాపంపల్లి అశోక్, కంబదూరు రాంభూపాల్‌రెడ్డి,నాగరాజు,దాదాలతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. కార్యకర్తల ప్రసంగాలు సాగుతున్నంతసేపు పిసిసి అధ్యక్షుడు కార్యకర్తల మధ్యనే సామాన్యకార్యకర్తలాగా కూర్చొవడం అలకించడం అందరినీ అకట్టుకుంది.

అడిగిన వారందరికీ సంక్షేమ పథకాలందిస్తాం

- ప్రభుత్వ విప్ యామినీబాల



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ యామినీబాల

శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త

అడిగిన వారందరికి సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామని ప్రభుత్వ విప్ యామినీబాల పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తరిమెల గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి టీడీపీ కృషిచేస్తుందని, ప్రజా సమస్యలు ప్రజల మధ్యే తెలుసుకొని పరిష్కరించడమే దీని ఉద్ధేశ్యమన్నారు. చంద్రబాబునాయుడు తన సుదీర్ఘ పాదయాత్రలో తెలుసుకున్న విషయాలతో అనేక ప్రజాకర్షక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని శింగనమల, బుక్కరాయసముద్రం చెరువులకు నీరొదిలామన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసేందుకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. పేద ముస్లిం బాలికల వివాహానికి దుల్హాన్ పథకం కింద రూ.50వేలు అందిస్తున్నామన్నారు. అనంతరం ప్రజలకు చంద్రన్న కానుకలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమృత, జడ్పీటీసీ షాలినీ, తరిమెల సర్పంచు ఆదినారాయణ, తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ జయరాం, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీలత, ఏఓ సత్యనారాయణ, విద్యుత్ ఏఈ ప్రసాద్, తరిమెల డాక్టర్ రమణనాయక్, ఏపీఓ ఓబన్న, ఎంఐఏఈఓ శైలజ, టీడీపీ నాయకులు దేగల కృష్ణమూర్తి, మారుతీనాయుడు, గంగాధర్, తరిమెల రంగారెడ్డి, మదిరేపల్లి రవీంద్రరెడ్డి, గంగాధర్, దండు శ్రీనివాసులు, హెచ్‌డీసీ ఛైర్మన్ సంజీవరాయుడు, మాసూలు చంద్రమోహన్, చంద్రాయుడు, తెలుగు యువత నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది

-రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట పరిస్థితిల్లో సంక్షేమ పథకాలు అమలు -ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోంది -ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురంఅర్బన్, జనవరి2 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, రాష్ట్ర విభజన అనంతరం ఎంతో క్లిష్టపరిస్థితిల్లో వున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 1,12,25,33,45 డివిజన్లలో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని లాంఛనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ వి.వి.ఎస్.మూర్తి అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మెల్యే జన్మభూమి సందేశాన్ని ప్రజలకు వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే నాలుగు విడతలుగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించి అర్హులైనవారందరికీ, అన్ని వర్గాల ప్రజలకు గతంలో ఏ ప్రభుత్వం చేయనంతగా తమదైన శైలిలో పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతోందన్నారు. ఎంత చేసినా ఎక్కడో కొంత సమస్యలు వుంటాయన్న ప్రధాన ఉద్ధేశంతో ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఈ నెల 11 వరకు పది రోజుల పాటు అన్ని ప్రాంతాల్లో నిర్వహించి ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి పరిష్కరించడానికి ప్రత్యేకంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. నగరంలోని 50 డివిజన్లలో ఈ జన్మభూమి కార్యక్రమం నిర్వహించి పూర్తి స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంబంధిత అధికారులు కార్యక్రమంలో వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల అర్జీలకు రశీదులు అందజేస్తారని, అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులతో పాటు ఎన్టీర్ గృహాలు, మంచినీటి సమస్య, పారిశుద్ధ్య సమస్య, ఇతరత్రావాటిన్నిటిని జన్మభూమి దృష్టికి తీసుకొస్తే తక్షణం పరిష్కారానికి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అర్హులైనవారందరికీ త్వరలో 6వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించే బృహత్తర కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నగర పరిధిలోని పార్కుల్లో జిమ్‌లు ఏర్పాటు చేశామని, అలాగే రాష్ట్రంలో ఎక్కడాలేనివిధంగా నేషనల్ పార్కుకు వంద ఎకరాలు కేటాయించి అందులో శిల్పారామాన్ని ఏర్పాటు చేసిన ఘనతం మన నగరప్రజలకే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు ఈ పార్కును నిర్వీర్యం చేసిన విషయం నగరవాసులకు తెలిసిందేనన్నారు. నగరంలో దశాబ్ధాల తరబడి ఇళ్లు నిర్మించుకుని నివాసాలుంటున్నవారందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే నీరుగంటివీధి, నవోదయకాలనీ తదితర ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. భవిష్యత్‌లో అన్ని



ప్రాంతాల్లో నివాసాలు వున్నవారందరికీ పట్టాలు పంపిణీ చేస్తామని హామి ఇచ్చారు. నగరమేయర్ మదమంచి స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం వివిధ రూపాల్లో నిధులు మంజూరు, నగరాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలని వివరించారు. భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగరప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. సభకు అధ్యక్షత వహించిన నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ ఈ మూడన్నర ఏళ్లలో రాష్ట్రంతో పాటు ఆయా స్థానిక ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించడంలో భాగంగా ఈ జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు ఇంకా ఎవరికైనా అందకపోతే ఈ ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు అందిస్తే వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంతకమునుపు ప్రభుత్వం ఈ మూడన్నరేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యాక్రమాలను నోడల్ అదికారులు చదివి వినిపించారు. అలాగే విద్యార్థులు, కళాకారులు, మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల రూపంలో వినిపించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను,ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్‌మురళి, వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మరళి, గ్రంధాలయ చైర్మన్ గౌస్, డిప్యూటి మేయర్ సాకే గంపన్న, అడ్వకేట్ ఆదెన్నతో పాటు ఆయా డివిజన్ల కార్పొరేటర్లతో పాటు నగరపాలక సంస్థ అధికారులు, రెవెన్యూ అధికారులు,పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, డ్వాక్రా గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మా ప్రభుత్వం చెప్పిందే చేస్తోంది

ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి



జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

కంబదూరు, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాన్ని మండల పరిధిలోని నూతిమడుగు గ్రామంలో మంగళవారం సర్పంచ్ నరసింహులు అధ్యక్షతన ప్రారొంభం అయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి టీడీపీ ప్రభుత్వం చెప్పిందే చేస్తోందన్నారు. నూతి మడుగు పంచాయతీలోని తిప్పేపల్లి, సీవీ.తాండ గ్రామాలకు సీసీ రోడ్లు వేయడానికి రూ 1.30 లక్షలు మంజూరు చేశామన్నారు. కంబదూరు మండలానికి రుబ్బన్ స్కీం కింద రూ. 130 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కరెంటు ఎప్పుడు వచ్చేదో.. పోయేదే తెలియదన్నారు. రఘువీరారెడ్డి ప్రజలను మభ్యపెట్టే ఆలోచనలను మానుకోవాలని హితవు పలికారు. రైతులకు పంటలు పండించుకునేందుకు ప్రభుత్వం టెక్నాలజీతోకూడి మోటార్లను మండలంలోని ప్రతి రైతుకు ఉచితంగా అందిస్తోందని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చే ప్రతి మూడు మోటార్లకు ఒక ట్రాన్స ఫార్మర్ పెడతామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. కుంకుమ, పసుపు కింద మహిళలకు ఇప్పటి వరకు వారివారి ఖాతాల్లో రూ. 6వేలు డబ్బులు బ్యాంకులో జమచేశామన్నారు. మరోక రూ. 4 వేలు మహిళలకు సంబంధించిన అకౌంట్లలో వేస్తామన్నారు. అనంతరం తిప్పేపల్లి ఎస్సీ కులస్తులు ఎమ్మెల్యే వద్దకు వెళ్లి ఎస్సీలకు తక్కువగా ఇళ్లు మంజూరు చేశారని.. మరోక వంద ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. జెడ్పీటీసీ రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇన్‌పుట్ సబ్సిడీ రాని రైతులందరికి వారివారి అకౌంట్లలో సబ్సిడీ మొత్తాన్ని జమచేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. తిప్పేపల్లిలో తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. నూతి మడుగులో గురుకుల పాఠశాలను రూ. 70 లక్షలతో నిర్మించామన్నారు. బాలవెంకటాపురం గ్రామానికి వివిధ అభివృద్ధి పనులకు రూ. 30 లక్షలు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. అంతకు మునువు ఎంపిపి గోవిందుచౌదరి, సర్పంచ్ నరసింహులు, మండల కన్వీనర్ శివన్న, మాజీ ఎంపిపి లక్ష్మినారాయణ, కంబదూరు సర్పంచ్ శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, జిల్లా టీడీపీ కార్యదర్శి దండా వెంకటేసులు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్బాస్ మోటర్లను, పింఛన్లు లబ్దిదారులకు అందించారు. తొలుత జన్మభూమి కార్యక్రమాన్ని జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయ్‌శేఖర్, ఎంపీడీవో శివారెడ్డి, తహశీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంఈవో సాయికృష్ణ, వ్యవసాయాధికారి, సీడీపీవో శ్రీదేవి, వెలుగు ఏపీయం నాగరాజు, ఉపాధి ఏపీయం హనుమంతరాయుడు, విద్యుత్ ఏఈ గురుప్రసాద్, ఎస్ఐ నరసింహులు, ఎంపీహెచ్ఈవో కుమారవెంకటేశ్వర్లు, మహ్మద్, ఆయుర్వేదిక్ డాక్టర్ రాధాకుమారి, కళ్యాణదుర్గం జెడ్పీటీసీ కొళ్లప్ప. మాజీ మండల కన్వీనర్ నరసింహులు తదితర మండల అధికారులు కార్య క్రమంలో పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే చాంద్‌బాషా



చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు,జనవరి 2 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చేయటానికి జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని హాల్లుగుండు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమి- మావూరు కార్యక్రమంలో ఎమ్మెల్యే చాంద్‌బాషా పేర్కొన్నారు. పేద ప్రజల కొరకు మన ముఖ్యమంత్రి చంద్రన్నబీమా, చంద్రన్న కానుక, ఎన్టీఆర్ గృహ నిర్మాణం, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్, ఎన్టీఆర జలసిరి వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారు. రాష్ట్రానికి కనీసం రాజధాని లేని పరిస్థితిలో కూడా అమరావతిలో తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేసి.. హైదరాబాదు నుంచి ఉద్యోగులను రప్పించి.. పాలన కొనసాగిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి ధేయమన్నారు. మండలంలో ఎం. అగ్రహారం పంచాయతీ, హాల్లుగుండు గ్రామపంచాయతీలను ఆదర్శ గ్రామ పంచాయతీలుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అందుకుగాను, ఎం. అగ్రహారంకు లక్షరూపాయలు, హాల్లుగుండు గ్రామపంచాయతీకి రూ. 70వేలు నగదు బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు.

అధికారులను నిలదీసిన గ్రామప్రజలు:

జన్మభూమి- మావూరు కార్య క్రమంలో హాల్లుగుండు, జోగన్నపేట గ్రామ పంచాయతీల్లో తహశీల్దార్ కళావతి, ఎంపీడీవో మగ్బూల్‌బాషాలు రెండు బృందాలుగా ఏర్పడి నిర్వహించడం జరిగింది. హాల్లుగుండు గ్రామంలో పలువురు వృద్ధులు, వికలాంగులు గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా పింఛన్ రాలేదని అధికారులను నిలదీశారు. జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే పింఛన్లు, ఇళ్లు మంజూరు చేస్తున్నారని. తాము అర్హులము కాదా అని మండిపడ్డారు. పలువురు వృద్దులు, అధికారులను



అధికారులపై వాగ్వాదానికి దిగిన వృద్దులు, గ్రామస్తులు

నానా దుర్భాషలాడారు. అధికారులు ఏటువంటి హామీ ఇవ్వడానికి ఒక్కింత మిండకుండిపోవడం వారి వంతు అయింది. కారణం ఒక మండల స్థాయి అధికారికి కూడా అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేయడం వారి చేతుల్లో లేదు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ కళావతి, జిల్లా టీడీపీ కార్యదర్శి నాగభూషణం నాయుడు, ఎంపీపీ మహబూసాబ్, మాజీ జెడ్పీటీసీ అబ్దుల్ ఖాదర్, గాజేఖాన్ ఫయ్యాజ్, స్థానిక సర్పంచులు, విద్యుత్‌శాఖ ఏఈ. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ. హరిరామనాయక్, అధికారులు, ప్రజాప్రతినిధలు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారమే జన్మభూమి-మాఊరు లక్ష్యం

పామిడి, జనవరి 02 ప్రభాతవార్త

ప్రజాసమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపడుతోందని నగరపంచాయతీ చైర్మెన్ గౌస్‌ఫీర, ఎంపిపి సుమిత్రమ్మ, జడ్పీటిసి సభ్యురాలు జయలక్ష్మి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వార ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు ప్రారంభించటం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యమన్నారు. అధికారుల సమన్వయంతో ముందుకెళ్తూ ప్రజాభ్యున్నతికి పాటుపడతామన్నారు. ఇదిలావుండగా ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ సహకారంతో త్వరలోనే జి.కొట్టాల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాల పనులకు శ్రీకారం చుడుతామని జడ్పీటిసి సభ్యురాలు జయలక్ష్మి వెల్లడించారు. అనంతరం మంజూరైన పెన్షన్, రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలను లబ్దిదారులకు



జి.కొట్టాల జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న జడ్పీటిసి సభ్యురాలు జయలక్ష్మి.

అందజేశారు. తహాశీల్దార్ రమణారెడ్డి, ఎంపిడిఓ రమేష్‌నాయక్, కమీషనర్ నాసీర్‌హుసేన్, డిటి బాలాజీ, వైస్‌చైర్మెన్ బొల్లుశ్యామల, కౌన్సిలర్‌లు, కో-అప్షన్ సభ్యులు, టిడిపి కనీ్వనర్లు ముసలిరెడ్డి, మోహన్, నాయకులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగ్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

రాప్తాడు, జనవరి 2 ప్రభాతవార్త

స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ అన్నపూర్ణ తెలిపారు. మండల పరిధిలోని పాలచెర్ల, బోగినేపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా దాదాపు 30మంది మహిళలకు సామూహిక సీమంతాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మాతా,శిశు మరణాలను తగ్గించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ప్రతి గర్భిణి, బాలింతలు అంగన్‌వాడీ సేవలను క్రమంతప్పకుండా వినియోగించుకోవాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలను నిర్మూలించాలని వైద్యాధికారి డాక్టర్ అనిత, షమీంతాజ్‌లు తెలిపారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుంగా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు సీసీ అన్నపూర్ణ, బీమా మిత్ర లలిత, ఏఎన్‌ఎంలు వరలక్ష్మి,శ్రీలత, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎ.సునంద, రామేశ్వరమ్మ, వైద్య సిబ్బంది విశాలక్షి, సీహెచ్‌ఓ రవూఫ్, చంద్రబాబు, వైద్యమిత్ర భారతి, అశా కార్యకర్తలు అనిత, రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం
-మండల ప్రధాన కార్యదర్శి మిడతలశీనయ్య

రాప్తాడు, జనవరి 2 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం కృషిచేస్తోందని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మిడతల శీనయ్య తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తొలి తెలుగు పండుగ సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలనే ఉద్ధేశ్యంతో సీఎం చంద్రబాబునాయుడు ఉచిత కానుకలను అందజేస్తున్నారన్నారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రిపరిటాల సునీత ఆధ్వర్యంలో మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామంలో 492మంది రేషన్‌కార్డుల లబ్దిదారులకు ఉచితంగా చంద్రన్నసంక్రాంతి కానుకలుపంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీలర్ బాలగొండ మలికార్జున, కోఆప్షన్ మెంబరు జాఫర్, నాయకులు ఉజ్జినేశ్వర, ఆదినారాయణ, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో ప్రతి సమస్యా పరిష్కారం

నార్పల జనవరి02 ప్రభాతవార్త

జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా అయా గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని జడ్పిటిసి అలం శిరీష పేర్కొన్నారు.మంగళవారం మండల పరిదిలోని నాయనపల్లి,వెంకటాంపల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఎంపీపి అకుల అరుణ,జడ్పిటిసి అలం శిరీష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే అధికార యంత్రాంగాన్ని పంపి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమం చేపట్టిందని వారు తెలిపారు.ఈరెండు పంచాయతీల పరిదిలో 8కొత్త రేషన్‌కార్డులు,ఎన్టీఅర్ గృహ నిర్మాణ పథకంలోభాగంగా ఇళ్ళు మంజూరైన 30మంది లబ్ధిదారులకు స్థలధృవీకరణ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.అలాగే ఇద్దరికి చంద్రన్న భీమా,అర్హులైన తెల్ల రేషన్‌కార్డు దారులకు చంద్రన్న సంక్రాంతికానుకలను అందించడం జరిగింది.ఈకార్యక్ర మంలో తహశీల్దార్ శ్రీధర్‌బాబు,ఎంపీడీఓ సాల్మన్,ఏఓ వెంకట్‌కుమార్,పలువురు మండల అధికారులు,టిడిపినాయకులుఅకులఅంజనేయులు,వైస్‌ఎంపీపి తిప్పన్న, రాఘవనాయుడు,తిరుపతి నాయుడు,సాయి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే మండలవ్యాప్తంగా నూతన రేషన్‌కార్డుల కోసం అన్ని అర్హతలున్న 590మంది లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకోగా కేవలం 99 నూతన రేషన్‌కార్డులు మాత్రమే మంజూరుకావడంతో అశావహుల అశలు అవిరయ్యాయి. సుమారు యేడాది కాలంపాటు వేచిచూసి ఈజన్మభూమి కార్యక్రమంలోనైనా నూతన రేషన్‌కార్డు వస్తుందనే నమ్మకంతో ధరఖాస్తు చేసుకుంటే కార్డులు మంజూరుకాలేదని పలువురు లబ్ధిదారులు తమ అవేదన వ్యక్తం చేశారు.829 మంది నూతన పెన్షన్లకోసం ధరఖాస్తు చేసుకుంటే ఒక్కటంటే ఒక్క పెన్షన్ కూడా మంజూరు కాకపోవడం గమనార్హం.



నాయనపల్లిలో మాట్లాడుతున్న జడ్పిటిసి అలం శిరీష

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో అందని ఆర్థిక సహాయం
కార్యాలయం చుట్టు వికలాంగుడు ప్రదక్షణలు

బుక్కరాయసముద్రం జనవరి 2 ప్రబాతవార్త

వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతి కింద లక్ష రూపాయలు అందజేస్తుంది. ఈ పథకం కింద బుక్కరాయసముద్రం మండలం లోని కొర్రపాడుగ్రామానికి చెందిన గోగుల రామాంజినేయులు(వికలాంగుడు) తండ్రి గోగుల సన్నప్పయ్య. ఇతను 24.11.2016 లో కళ్యాణదుర్గానికి చెందిన శ్వేతను వివాహంచేసుకొని సంభందిత వికలాంగుల సంక్షేమశాఖకు దరఖాస్తు చేసుకోవడం జరిగినది. అయితే సంబందిత కార్యాలయంనుండి అప్లయి చేసుకున్నదరఖాస్తును స్థానిక మండల రెవెన్యూకార్యాలయం బుక్కరాయసముద్రం పంపడం జరిగినది.అయితే రెవెన్యూఅధికారులు 14.11.2017 లో దరఖాస్తుచేరినది అయితే సంబందిత విఅర్‌ఓ విచారణ చేపట్టి నివేదికను కార్యాలయానికి అందజేశారు వాటిని అదారంగ పై అధికారులు నివేదిక తయారుచేసి సంబందిత వికలాంగుల అపీసుకు పంపాలి అయితే ఇంతవరకు అధికారుల నిర్లక్షంతో జాప్యంచేస్తున్నారు అపీసుచుట్టు తిప్పుకుంటునారు జిల్లా కేంద్రానికి దగ్గరలో వున్న బుక్కరాయసముద్రం మండలంలోనే ఇలాజరిగుతే మారు మాల మండలాల పరిస్థితి ఎలావుంటుందని వికలాంగుడు అవేదన వ్యక్తంచేస్తున్నాడు.ఇప్పటికైన అధికారులు స్పందించి నివేదికను పంపాలని కోరుకొనుచున్నాడు.

గుత్తిలో రసాభసాగా జన్మభూమి

గుత్తి, జనవరి 2 ప్రభాతవార్త



చైర్ పర్సన్ చేతులో మైకు లాక్కుంటున్న దృశ్యం

గుత్తిమునిసిపాలిటీలో మంగళవారం చేపట్టిన ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం ప్రజాస్పందన లేక వెలవెలబోయింది. మరో వైపు సమస్యలపై ప్రజాప్రతినిధులను నిలదీయడంతో జన్మభూమి కార్యక్రమం రసాభసాగా మారింది. చెన్నేపల్లి గ్రామంలో 1వ పరిధిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సమస్యలను పరి ష్కరించకుండా.. పదవుల కోసమే ప్రాకులాడుతు న్నారని ఆ గ్రామానికి చెందిన వెంకటరాముడు, నాగరాజు, నారాయణలు చైర్‌పర్సన్ తులశమ్మతో వాగ్వివాదానికి దిగారు. చైర్ పర్సన్ మాట్లాడుతుండగా మైక్ లాక్కున్నారు. పోలీసులు, అధికారులు జోక్యం చేసుకోవడంతో సమస్య సర్దుమనిగింది. అదేవిధంగా 21వార్డు గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో వేదిక ఏర్పాటు చేయకపోవడంతో అధికారులు కట్టపై కూర్చున్నారు. అక్కడకూడా ప్రజలు ఏవరూరాలేదు. చెన్నేపల్లి డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలోప్రజలు, ఏ ఒక్క అధికారి కానరాలేదు. కేవలం దిష్టిబొమ్మలా ఏర్పాటుచేసిన షామీయాన కనిపించింది. టీడీపీ నేతలు ప్రజలను గ్రామ సభలకు రప్పించే కృషి విఫలం అయిందని చెప్పవచ్చు. తొలిరోజు జన్మభూమి కార్యక్రమం నామమాత్రంగా జరిగింది. సమస్యలు పరిష్కారంకానీ గ్రామసభలు అవసరం లేదంటూ ప్రజలు హాజరు కావడానికి నిరాశ వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా టి.పెద్ద శ్రీనివాసులు
-సంవత్సరాల కాలం తరువాత రెగ్యూలర్ కార్యదర్శి నియామకం

ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా టి.పెద్ద శ్రీనివాసులు నియమితులయ్యారు. దీంతో ఆయన ఇక్కడ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. మేజర్ పంచాయతీకు దాదాపు 3 సంవత్సరాల కాలంగా రెగ్యూలర్ కార్యదర్శి లేకపోగా చిన్నముష్టూరు గ్రామ కార్యదర్శి టి.వెంకటరమణ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తూ వచ్చారు. ఈక్రమంలోనే ఆయనతో పంచాయతీ పాలకపక్షానికి, వార్డు సభ్యులకు మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తడం, నిత్యం గొడవలు జరుగుతుండటం దీనికితోడు ఆయనకు అనారోగ్య సమస్యలు ఏర్పడటంతో గత ఏడాది ఆయన దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు, దీంతో పంచాయితీ పాలన కుంటుపడే పరిస్థితుల్లో ఉన్నతాధికారులు ఉరవకొండ ఎంపీడీఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న విడపనకల్లు ఈఓఆర్‌డీ వై.శివకుమార్‌కు మేజర్ గ్రామ పంచాయితీకు కూడా ఇన్‌చార్జ్ కార్యదర్శి బాధ్యతలు అప్పగించడంతో ఆయన ఇప్పటిదాకా కార్యదర్శిగా వ్యవహరించారు. ఈక్రమంలోనే గుత్తి మండలంలోని పెద్దొడ్డి పంచాయతీకు గ్రేడ్-2 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న టి.పెద్ద శ్రీనివాసులను పదోన్నతి కల్పించి గ్రేడ్-1 కార్యదర్శిగా ఉరవకొండ మేజర్ పంచాయితీకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రభాత వార్త'తో మాట్లాడుతూ అందరి సహకారంతో పంచాయతీను అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



బాధ్యతలు స్వీకరించిన నూతన పంచాయతీ కార్యదర్శి టి.పెద్ద శ్రీనివాసులు

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించండి
జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అడ్డుకున్న ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థి నాయకులు

గుంతకల్లు రూరల్, జనవరి 02, ప్రభాతవార్త



జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అడ్డుకుని ఎం.పి.డి.ఓ.తో వాదిస్తున్న ఎస్.ఎఫ్.ఐ. నాయకులు

రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాలుగేళ్ల కాలంలో అధికార పార్టీ గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించకుండా, ప్రజాసమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జన్మభూమి-మాఊరు పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తే ప్రజావ్యతిరేకత తప్పదని మంగళవారం కసాపురం గ్రామంలో జరిగిన తొలిరోజు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థి నాయకులు కార్యక్రమాన్ని అడ్డుకుని అధికారులతో వాదనకు దిగారు. మండల పరిధిలోని కసాపురం గ్రామంలో తొలిరోజు జన్మభూమి కార్యక్రమం నిర్వహించేందుకు మండల అధికారులుచేరుకున్నారు. కార్యక్రమాన్నిప్రారంభించి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు పంపిన ప్రమాణ పత్రాన్ని చదివి ప్రజలచేత ప్రమాణం చేయించారు. అనంతరం అధికారులు మండలంలో ఇప్పటివరకుచేపట్టిన అభివృద్ధిపనులు, సంక్షేమ పథకాల అమలు తీరును వివరించేందుకు సమాయత్తం అవుతుండగా అక్కడికి చేరుకున్న ఎస్.ఎఫ్.ఐ.విద్యార్థినాయకులు కసాపురంరమేష్‌నాయకత్వంలోసభావేదిక ముందుకు చేరుకుని నిరసన నినాదాలు చేస్తూ నేలపై బైఠాయించారు. ఈసందర్భంగా కసాపురం రమేష్ మాట్లాడుతూ కసాపురం, దోసలుడికి, బుగ్గసంగాల గ్రామాలకు తాగునీటిని అందించేందుకు రూ.2కోట్లు వ్యయం చేసి నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను అధికారులు పట్టించుకోక పోవడంవల్ల రిజర్వాయర్‌లో కంపచెట్లు పెరిగాయని ఆరోపించారు. కళ్లముందే హంద్రీనీవా, సుజలస్రవంతి కాలువగుండా క్రిష్ణానీరు తరలిపోతోందని, ఆనీటితో రిజర్వాయర్‌ను నింపి పైమూడు గ్రామాల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. అలాగే కసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 500మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలకు గదులకొరత వుందని, అదనపు గదులు కట్టించాలని, కసాపురంలో హాస్టల్ భవన నిర్మాణం చేపట్టాలని పలుమార్లు అధికారులకు విజ్ఞాపనలు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రధానంగా గ్రామంలో ప్రతిఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రజలు సిద్ధంగావున్నా అధికారులు స్పందించక పోవడంవల్ల మరుగుదొడ్ల నిర్మాణం ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఇన్ని సమస్యలు గ్రామంలో వుండగా వాటిని పరిష్కరించకుండా కంటితుడుపు చర్యగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించి అర్జీలు ఇమ్మని ప్రజలను అడగడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నలవర్షం కురిపించడంతో సమాధానం చెప్పలేక అధికారులు నీళ్లు నమిలారు. చివరకు ఎం.పీ.డీ.ఓ. శంకర్ ఎస్.ఎఫ్.ఐ. నాయకులతో మాట్లాడుతూ ముందు సభ జరగనివ్వండి, ప్రజా సమస్యలగురించి చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పి ఎస్.ఎఫ్.ఐ. నాయకులనుండి వినతిపత్రం అందుకున్నారు. న్యాయమైన గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ఎం.పి.డి.ఓ. కార్యాలయం ముందు పెద్దఎత్తున ప్రజలతో ఆందోళన చేపట్టక తప్పదని రమేష్ హెచ్చరించారు.

బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాల చిత్రమాలిక









నగరంలోని కృష్ణకళామందిరంలో జిల్లా సాంస్కృతిక మండలి,విద్యాశాఖ రాష్ట్ర భాషా సాంస్కృతిక శా ఆధ్వర్యంలో ఐదవ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళాప్రదర్శన దృశ్యమాలిక













తాడిపత్రి వార్త

శ్రీగాయత్రిమాత ఆలయంలో పౌర్ణమి వేడుకలు

తాడిపత్రి, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని సంజీవనగర్‌లో వెలసిన శ్రీగాయత్రిమాత ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని ఉదయ ం అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు తదితర పూలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీఅమరలింగేశ్వరస్వామి, శ్రీదత్తాత్రేస్వామికి పంచామృతాభిషేకం, అర్చనలు తదితర పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారు, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసా దాలు పంపిణీ చేశారు. రాత్రి శ్రీగాయత్రిమాత, శ్రీఅమరలింగేశ్వరస్వామి, శ్రీదత్తాత్రేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ గ్రామోత్సవంలో పాల్గొన్నారు.


శ్రీగాయత్రిమాత, అమరలింగేశ్వర, దత్తా త్రేయస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నేడు శ్రీరమణమహర్షి 138వ జయంతి వేడుకలు


శ్రీరమణమహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రి, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీరమణమహర్షి ఆశ్రమంలో స్వామివారి 138వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉద యం ఆత్మ విచారణ, స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు వివి బ్రహ్మం అంధులకు సంచులు, దుస్తులు అందచేయ నున్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార ్యక్రమాలు నిర్వహించనున్నారు. హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకోవాని నిర్వాహకులు వివి బ్రహ్మం, రమణమహేష్‌లు తెలియచేశారు.

రెండు గ్రామాల్లో జన్మభూమి - మాఊరు


దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

యల్లనూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని వెంకటాంపల్లి, నీర్జాంపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన జన్మభూమి - మాఊరు ఐదవ విడత కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు పలు సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందచేశారు. వెంకటాంపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగా లేదని అధికారులను చుట్టుముట్టారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేసుకున్నా బిల్లులు మంజూరు చేయ లేదని తెలియచేశారు. బిల్లులు వెంటనే మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియచేశారు. ఇందులో భాగంగా హార్టికల్చర్‌కు సంబంధించి 1, ఉపాధి పనులకు సంబంధించి 4, విద్యుత్ సరఫరా కోసం 1 దరఖాస్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శివాజిరెడ్డి, ఎంఇఒ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ రామలింగారెడ్డి, ఎఒ ఆంజనేయులు, హౌసింగ్ ఎఇ రాజశేఖ ర్‌రెడ్డి, ఆర్‌ఐ చిరంజీవి, వెలుగు ఎపిఎం సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు. ఎస్‌ఐ గంగాధర్, ఎఎస్‌ఐ కృష్ణమూర్తిలు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామి కల్యాణోత్సవం

పెద్దపప్పూరు, జనవరి 2 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానదితీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఅశ్వత్థనారాయణస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. తాడిపత్రి పట్టణంలోని కిషోర్ ప్రింటర్స్ వారు స్వామివారి కల్యాణోత్సవాన్ని జరిపించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నూతన సర్వేయర్‌గా గోవిందరాజులు

యల్లనూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నూతన సర్వేయర్‌గా గోవిందరాజులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సుశాంతి బదిలీపై వెళ్లడంతో ఆ స్థానం ఖాళీ ఏర్పడింది. ఈ స్థానంలో అనంతపురంలో విధులు నిర్వహిస్తున్న గోవిందరాజులు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.

భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్‌వాటర్‌ప్లాంట్ ప్రారంభం


మినరల్‌వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఐలు స్నేహ, శ్రావణి, సాహితి, శరణ్య, త్రిష, పుట్లూరుకు చెందిన నాగార్జునరెడ్డి, రాఘవేం ద్రరెడ్డి, సతీష్ చంద్రారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, పురుషోత్తంలరెడ్డిల సహకారంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా రని వారి అభి వృద్ధి చూసి తమవంతు అభివృద్ధికి తోడ్పడేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణంతో పాటు గత 8 సంవత్సరాలుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు మొదట మూడు స్థానాలు వచ్చిన వారికి దాదాపు 15 వేల రూపాయల బహుమతులు అందచేయడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఎటువంటి అభివృద్ధికి తోడ్పడాలన్న భూమిరెడ్డి ట్రస్ట్ ముందుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లన్న, ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డి, సర్పంచు లక్ష్మిదేవమ్మ, గ్రామ ప్రజలు నారాయణరెడ్డి, రామకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ విష్ణుమూర్తి

పెద్దపప్పూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని జూటూరు గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన వారికి మండల వైద్యాధికారి డాక్టర్ విష్ణుమూర్తి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రస్తుతం వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన హాజరైన వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి - మాఊరు - ఎంపిపి రంగయ్య


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి రంగయ్య

యాడికిరూరల్, జనవరి 2 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపిపి రంగయ్య తెలియచేశారు. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని వెంగన్నపల్లి, వేములపాడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగన్నపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలు నెలకొని వుంటే తమ దృష్టికి తీసుకొస్తే ఆయా శాఖల అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా 108 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అర్హులైన వారందరికి ఫించన్లు, రేషన్‌కార్డులు అందచేయడంతో పాటు ఎన్‌టిఆర్ గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనం తరం గ్రామంలోని గర్భవతులకు సీమంతాలు చేశారు. అనంతరం కార్డుదారులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఆయా గ్రామ సభల్లో తహశీల్దార్ బ్రహ్మయ్య, జెడ్‌పిసిఇఒ శోభాస్వ రూపారాణి, మండల ప్రత్యేక అధికారి పవన్‌కుమార్‌లు ఎంపిడిఒ యోగానందరెడ్డి, అడిషనల్ డిఎంహెచ్‌ఒ పద్మావతమ్మ, సర్పంచులు గిరమ్మ, చంద్రకళ, టిడిపి నాయకులు నాగమునిరెడ్డి, నరసింహులు, శ్రీనాథ్‌రెడ్డి, ఇఒఆర్‌డి నాగమ్మ, ఎంపిహెచ్‌ఇఒ కోదండరామిరెడ్డి, హౌసింగ్ ఎఇ రంగనాయకులు, ఎఒ వసుంధర, ఎంఇఒ కాశెప్ప, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఎపిఒ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. ఎస్‌ఐ కత్తి శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు.

జన్మభూమి - మాఊరు


చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని ఎ.కొండాపురం, కోమటికుంట్ల గ్రామాల్లో తహశీల్దార్ పుల్లన్న, ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార ్యక్రమంలో అధికారులు ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ప్రభుత్వం ద్వారా చంద్రన్న సంక్రాంతి కానుకలను కార్డుదారులకు అందచేశారు. అంతేకాకుండా డ్వాక్రా మహిళలకు పావులా వడ్డీ రుణాల బాండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి నాగేంద్రప్రసాద్, సర్పంచులు సూర్యనారాయణ, ఐకెపి ఎపిఎం నారాయణమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, ఎంఇఒ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర వార్త

రోళ్ళ, అమరాపురం, పావగడ, అగళి, గుడిబండ

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

తాడిపత్రి, జనవరి 2 ప్రభాతవార్త

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐలు రాఘవరెడ్డి, శ్రీధర్, శివప్పలు తెలియచేశారు. మంగళవారం పట్టణంలోని రజకవీధిలో ఎస్ఐలు రాఘవరెడ్డి, శ్రీధర్, శివప్పలు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో తిరుగుతూ ఫుట్ పెట్రోల్, సోషియల్ ఈవిల్స్, రోడ్డు భద్రత పంచసూత్రాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. అదేవిధంగా ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు తమకు సమాచారం అందిస్తే పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.


వార్డులో తిరుగుతన్న ఎస్ఐలు, సిబ్బంది

నాగినాయనిచెరువులో జన్మభూమి - మా ఊరు బహిష్కరణ


నాగినాయనిచెరువు గ్రామస్తులు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరించి బైఠాయించిన దృశ్యం



నాగినాయనిచెరువు గ్రామస్తులు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరించి బైఠాయించిన దృశ్యం

సోమందేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని మండల పరిధిలోని నాగినాయనిచెరువు పంచాయితిలో గ్రామస్తులు అడ్డుకుని అధికారులను ఘోరావు చేస్తూ బహిష్కరించి సంఘటన జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో అధికార బృందం పాల్గొనగా మాజీ సర్పంచు బీలేనాయక్ ఆధ్వర్యంలో పలువురు అడ్డుకున్నారు. తహశీల్దార్ రామాంజనేయరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌తో రైతులు మాట్లాడుతూ పాపిరెడ్డిపల్లి, నాగినాయనిచెరువు, గుడిపల్లి గ్రామాల పరిధిలోని వేలుపుకొండ క్వారీ పనులు నిలుపుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం, మైనింగ్‌శాఖ ఇచ్చిన ఉత్తర్వులు తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. తరతరాలుగా వేలుపుకొండలో పూజలు నిర్వహిస్తామని, కొండ పరిసర ప్రాంతాల్లో తమ సాగు భూములు ఉన్నాయని, బ్లాస్టింగ్ పనుల వల్ల కొండ దెబ్బతినడమే కాకుండా తమకు చెందిన భూములు ఎందుకు పనికిరాకుండా పోతాయని, అధికారులు పనులు నిలిపివేస్తామని హామీ ఇస్తే తప్ప జన్మభూమి కార్యక్రమాన్ని జరగనీయమని భీష్మించి కూర్చున్నారు. ఒక దశలో పరిస్థితి ఉధృతంగా మారడంతో మండల నాయకులు భానుకీర్తి, సిద్దలింగప్ప, మరికొందరు గ్రామస్తులతో చర్చించి క్వారీ పనుల నిలుపుదలకు తాము కూడా సహకరిస్తామని సభ జరిగేలా చూడాలనడంతో కార్యక్రమం సజావుగా నిర్వహించారు.

– గుడిపల్లిలో సజావుగా జన్మభూమి – మా ఊరు

ఎంపిడిఓ నాగన్న ఆధ్వర్యంలో గుడిపల్లిలో మంగళవారం రచ్చకట్టపై నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సజావుగా జరిగింది. ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన పలు కార్యక్రమాలు, అవి అందున్న తీరు, వాటి లబ్ధిపై ప్రజలతోనే సమావేశంలో మాట్లాడించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాల్లో అధికారులు పాల్గొని గర్భిణులకు పసుపు కుంకుమ,చీరలతోపాటు సర్పంచు అందించిన పౌష్టికాహారాన్ని కూడా అందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నాగన్న, సర్పంచు వెంకటరత్నం, వ్యవసాయశాఖ అధికారి ఎలిజబెత్, ట్రాన్స్‌కో అధికారి వెంకటేశులు, ప్రధాన వైద్యులు కావ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుధారాణి, అదేవిధంగా నాగినాయనిచెరువు జన్మభూమి కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, సర్పంచు అశ్వర్థప్ప, పలువురు అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి కలిసిరండి - జన్మభూమిలో నాయకులు

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ప్రతిఒక్కరు మద్దతుగా కలిసిరావాలని బిసి కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు, మునిసిపల్ ఛైర్‌పర్సన్ ఆర్.లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం ప్రారంభమైన జన్మ భూమి - మా ఊరు కార్యక్రమంలో 1, 8, 18, 20 వార్డుల నందు సభలు జరిగాయి. ప్రభుత్వ పథకాలు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగాలు చేశారు. తదుపరి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ భాగ్యలక్ష్మి, వైస్ ఛైర్మన్ జెపికె రాము, నాయకులు నాగరాజు, పట్టణ టిడిపి అధ్యక్షులు తిమ్మయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

న్యాయవాదుల బిసి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

బిసి న్యాయవాదుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో జరి గింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజురెడ్డి, సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డిల తోపాటు టిడిపి నాయ కులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. కార్యక్రమంలో న్యాయవాదులు సిద్దు, మనోహ ర్‌రెడ్డి, నాగప్ప, గోపాలకృష్ణ, బిఎస్‌పి శ్రీరాములు, ఆంజనేయులు, ఎజిపి సుదర్శన్, రత్నమ్మ మొదలగువారు పాల్గొన్నారు.


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మున్సిపల్‌చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి

తాడిపత్రి, జనవరి 2 ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్‌చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 1,3,5,7 వార్డుల్లో 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికి ఫించన్లు, రేషన్‌కార్డులు, ఎన్‌టిఆర్ గృహకల్ప కింద ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హత వుండి ఫించన్లు రాని వారు వుంటే జన్మభూమి - మాఊరు కార్యక్రమలో దరఖాస్తులు అందచేయాలన్నారు. డ్వాక్రా సంఘాలకు పావులా వడ్డీ రుణాలు మంజూరు చేయడం, రైతుల రుణమాఫీ చేయడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, మైనార్టీల కార్పోరేషన్ల ద్వారా అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. మహిళల ఆత్మగౌరం కాపాడేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లను స్పర్శ స్వచ్ఛంధ సంస్థ ద్వారా నిర్మించి ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆరోగ్యరక్షణ కోసం ఎన్‌టిఆర్ వైద్యపరీక్ష ద్వారా ఉచిత వ్యాధి నిర్ధారణ సేవలు అందించడం జరుగుతుందన్నారు. బిపిఎల్ కుటుంబాలకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించడం జరుగుతోందన్నారు. అందరికి ఇళ్లు పథకం ద్వారా పట్టణంలో ప్రతి ఒక్కరికి సొంత ఇళ్లు కలిగి వుండాలన్న ఉద్దేశ్యంతో ఇళ్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎన్‌టిఆర్ భరోసా కింద వృద్ధాప్య, వికలాంగ, వితంతు, చేనేత ఫించన్లు ప్రతినెలా అందచేయడం జరుగుతోందన్నారు. సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రన్న బీమాను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేద ప్రజలు క్రిస్మస్, సంక్రాంతి పండుగలను ఆనందంగా జరుపుకునేందుకు ఉచితంగా సరుకులను రేషన్‌షాపుల ద్వారా అందించడం జరుగుతోందన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత ్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, కౌన్సిలర్ డివి కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి, అధికారులు చాంద్‌బాష, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కె.సుధాకర్, తిరుపాల్‌రెడ్డి, రాంబాబు, నాగరాజు, ఆర్ఐ హసీఫ్, సీనియర్ అసిస్టెంట్ దాశరథి, వెంకటరమణ, గోపాలకృష్ణ, టిపిఓ సరోజ, విఆర్ఓ భీమలింగేశ్వర్‌రెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు ఉమాదేవి, లక్ష్మీకుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి

నిందితుడు అరెస్ట్ - రూ.60 వేల విలువైన వస్తువుల రికవరీ

తాడిపత్రి, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని బస్టాండ్ వద్ద షేక్‌అల్లు అనే నిందితున్ని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శివప్ప తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో వెండి, ఇత్తడి వస్తువులు చోరీ చేస్తున్న కేసుల్లో నిందితుడైన కడప జిల్లా పులివెందులకు చెందిన షేక్ అల్లు బస్టాండ్ వద్ద సంచరిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి 1200 గ్రాముల వెండి వస్తువులు, 1400 గ్రాముల ఇత్తడి వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాటి విలువ దాదాపు 60 వేల రూపాయల వరకు వుంటుందని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.


నిందితున్ని అదుపులోకి తీసుకున్న దృశ్యం

ముగ్గురు మట్కా బీటర్ల అరెస్ట్

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని రహమత్‌పూర్ సర్కిల్ సమీపంలో ముగ్గురు మట్కా బీటర్లను అరెస్ట్ చేసినట్లు సిఐ చిన్నగోవిందు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో రహమత్‌పూర్‌కు చెందిన జైనుల్లా, సయ్యద్‌బాబా, హర్షద్‌లు ఉన్నారు. వీరి నుంచి రూ.7560 స్వాధీనం చేసుకున్నామన్నారు.

బీటర్ల అరెస్ట్ చూపుతున్న సిఐ →



గుంతకల్లు వార్త

గుంతకల్లు రూరల్,గుత్తి, ఉరవకొండ,విడపనకల్లు, వజ్రకరూరు.

12 గంటలు ఆలస్యంగా నడుస్తున్న కర్నాటక ఎక్స్‌ప్రెస్

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు

గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త

న్యూఢిల్లీ నుంచి బెంగళూరు వెళ్లే నెంబరు 12628 కర్నాటక ఎక్స్‌ప్రెస్ మంగళవారం 12గంటలు ఆలస్యంగా నడిచింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తరాదిలో తీవ్రంగాకురుస్తున్న పొగమంచు కారణంగా నార్తన్‌రైల్వే అధికారులు రైళ్లవేగాన్ని కుదించి రైళ్లు నడుపుతున్నందున దక్షాణాది వైపు వచ్చే అనేక రైళ్లు తీవ్ర ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూఢిల్లీ నుంచి బెంగళూరు వెళ్లే కర్నాటక సంపర్క్ క్రాంతి, నిజాముద్దీన్ నుంచి తిరుపతి వెళ్లే ఆంధ్ర సంపర్క్ క్రాంతితోపాటు న్యూఢిల్లీ నుంచి హైదరాబాదు వెళ్లే 12724 తెలంగాణా ఎక్స్‌ప్రెస్, 12722 దక్షిణ ఎక్స్‌ప్రెస్, నిజాముద్దీన్ నుంచి బెంగళూరు వెళ్లే 22692 కర్నాటక రాజధాని ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే దురంతో ఎక్స్‌ప్రెస్, న్యూఢిల్లీ నుంచి చెన్నై వెళ్లే 12622 తమిళనాడు ఎక్స్‌ప్రెస్, గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, కేరళ ఎక్స్‌ప్రెస్ వంటి అనేక ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేళలను మార్చి నడుపుతున్నందున ఇటువైపు వచ్చే రైళ్లు దాదాపు 8 నుంచి 1 2గంటల ఆలస్యంగా నడుస్తున్నాయి.

రేపు వాహనాల వేలం..

గుత్తి, జనవరి 2 ప్రభాతవార్త

గుత్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తు పట్టుపడిన వాహనాలను ఈనెల 4న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. ఒక ఇండికాతోపాటు డిజల్ ఆటోలు వేలం వేస్తున్నామని.. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొన్నాలన్నారు.

అరవింద్‌నగర్‌లో గ్యార్మీ పండుగ

గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త

స్థానిక రైల్వే కాలనీలో అరవిందనగర్‌లో స్థానికులు భక్తిశ్రద్ధలతో గ్యార్మీ పండుగను నిర్వహించుకున్నారు. మంగళవారం అరవిందనగర్ మాబుసుబానీ జెండాకట్ట సమీపంలో స్థానికులు మస్తాన్‌వలీ, జహంగీర్ బాషా, గౌస్‌లతో పాటు కాలనీవాసులు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నెట్టికంటుని హుండీ ఆదాయం రూ. 40 లక్షలు



హుండీ లెక్కింపులో పాల్గొన్న భక్తులు,అధికారులు

గుంతకల్లు రూరల్, జనవరి 02, ప్రభాతవార్త :

రాయలసీమలో ప్రముఖ హనుమాన్ ఆలయాల్లో మొదటిదైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అధికారులు హుండీల లెక్కింపు నిర్వహించగా రెండు నెలల కాలానికి దాదాపు రూ. 40 లక్షల ఆదాయం చేకూరినట్లు ఆలయ ఇన్‌ఛార్జ్ ఈ.ఓ. దేముళ్లు తెలిపారు. ఉదయం ఆలయం లోని ప్రధాన హుండీలతోపాటు, అన్నదాన సత్రంలోని హుండీలను అధికారులు, పాలకమండలి సభ్యులు, బ్యాంకు అధికా రుల సమక్షంలో లెక్కింపు జరిపారు. ఈకార్యక్రమంలో నగదు రూ. 39,76,396లు, 14 గ్రాముల బంగారు, 2 కిలోల 110 గ్రాముల వెండిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ ఛేర్మన్, అనువంశికధర్మకర్త సుగుణమ్మ, ఆలయ ఏ.ఈ.ఓ.మధు, సూపరింటెండెంట్‌లు వెంకటేశ్వర్లు, వేమన్న,హనుమంతు, సూపర్‌వైజర్‌నాగేశ్వరరెడ్డి, అభివృద్ధికమిటీపాలకసభ్యులు, హనుమాన్ సేవాసమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్‌లో 'చంద్రన్న సంక్రాంతి కానుకల' పంపిణీ

-సంతోషంగా పండుగ జరుపుకోవాలని టీడీపీ నాయకుల పిలుపు

ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక అంబేద్కర్‌నగర్ కాలనీలోగల 56వ నంబర్ ఎఫ్‌పీ షాపులో మంగళవారంరేషన్‌కార్డు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ జరిగింది. ఎఫ్‌పీ షాపు పరిధిలోని లబ్ధిదారులను ఒకచోట సమవేశపర్చి తేదేపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా ఎఫ్‌పీ షాపు డీలర్ వారికి కానుకలను పంపిణీచేశారు. ఈసందర్భంగా తేదేపానాయకులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పండుగ సరకులను ఉచితంగా అందిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో తేదేపా పట్టణఉపాధ్యక్షుడు యం.రామాంజినేయులు, సీనియర్ నాయకులు యం.గజ్జెన్న, జన్మభూమి కమిటీ సభ్యులు ఎస్.ఆనంద్‌బాబు, ఎస్.మల్లికార్జున, యం.వరప్రసాద్, టి.రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

పంపిణీల్లేవ్..ప్రసంగాలు మాత్రమే..!

-పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇంటిపట్టాల పంపిణీలు జరుగక పేదల అసహనం -వెలిగొండ, బూదగవి గ్రామాల్లో తూతూమంత్రంగా జన్మభూమి-మాఊరు -వెలిగొండ గ్రామసభకు హాజరైన ప్రత్యేకాధికారి, అనంతపురం ఆర్డీఓ ఎ.మలోల

ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త

జన్మభూమి కార్యక్రమంలోనైనా సామాజిక భద్రత పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇంటిస్థలాలను పంపిణీ చేస్తారని ఎదురుచూసిన పేదలకు నిరాశే ఎదురైంది. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బూదగవి, వెలిగొండ గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. ఎంపీడీఓ వై.శివకుమార్ నేతృత్వంలో గ్రామ సర్పంచ్ రామలక్ష్మి అధ్యక్షతన వెలిగొండ గ్రామంలో జరిగిన గ్రామసభకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఆర్డీఓ ఎ.మలోల, ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, హెచ్‌డీఎస్ ఛైర్మెన్ తూర్పింటి శంకరప్ప తదితరులు హాజరయ్యారు. బూదగవి గ్రామంలో తహశీల్దార్ బి.అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ సి.చిరంజీవి అధ్యక్షతన గ్రామసభ జరుగగా మండల ప్రత్యేక అధికారిణి హిమశైల ఇతర అధికారులు హాజరాయ్యారు. తొలిరోజూ గ్రామసభలు ఆలస్యంగా ప్రారంభంకాగా ప్రార్థన, అజెండా, ముఖ్యమంత్రి సందేశం, ప్రతీజ్ఞ, సాధించిన ప్రగతి తదితర అంశాలకు సంబంధించి అధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రసంగాలు మినహా ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇంటిస్థలాల పంపిణీ ఊసే లేకపోవడంతో పేదలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పింఛన్ల కోసం వేలసంఖ్యలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినా ఇప్పటివరకు ప్రభుత్వం నుండి వాటి మంజూరు ఉత్తర్వులు వెలువడలేదని తెలుస్తుండగా కొత్త పింఛన్ల పంపిణీ ఫిబ్రవరి నుండి జరుగుతుందని సమాచారం. ఇక రేషన్ కార్డుల విషయానికొస్తే వేల సంఖ్యలో ధరఖాస్తులు అందినా మండలానికి కేవలం కొత్తగా 291 రేషన్‌కార్డుల మంజూరు అయినా వాటికి సంబంధించి కార్డుల ప్రింటింగ్ పూర్తిస్థాయిలో జరుగలేదని సమాచారం. ఇంటిస్థలాల విషయాన్ని పరిశీలిస్తే ఈ సమస్య గ్రామాల్లో రాజకీయాలతో



లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వి.సుంకరత్నమ్మ తదితరులు

ముడిపడి వుండటం, ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా పట్టాల పంపిణీ ఊసే లేకుండా పోయింది. గ్రామసభల్లో చంద్రన్న కానుకలు, ఉపాధిహామీ జాబ్ కార్డులు, చంద్రన్న బీమా పథకం క్రింద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి మమా అనిపిస్తుండటం విశేషంగా చెప్పాలి. జన్మభూమి కార్యక్రమంలో ఆర్భాటంతప్ప పేదకు ఎలాంటి మేలు చేకూరడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఆసీఫ్, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, హౌసింగ్ డీఈఈ భూపతిరాజు, ఏఈ శివారెడ్డి, ఎంఈఓ ఈశ్వరప్ప, సీడీపీఓ అరుంధతి, ఏపీఓ శైలజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేశులు, సుధాకర్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ హనీఫ్ మహమ్మద్, హరినాథరెడ్డి, పశువైద్యులు డాక్టర్ దయాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగ్గయ్య, ఏఎస్‌డబ్ల్యూఓ నరేంద్రనాథ్‌రెడ్డి, ఆర్ఐలు లింగేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారందిశగా ప్రభుత్వం అడుగులు - మున్సిపల్ ఛేర్‌పర్సన్ అపర్ణ

గుంతకల్లు, జనవరి 02, ప్రభాతవార్త :

రాష్ట్రప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా తెలుగుదేశం ప్రభుత్వం అడుగులు వేస్తోందని మున్సిపల్‌ఛేర్‌పర్సన్ కోడెలఅపర్ణ పేర్కొన్నారు. 5వవిడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మొదటిరోజు కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డుల్లో కౌన్సిలర్ గుణశేఖర్ అధ్యక్షతన ప్రారంభమయింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఛేర్‌పర్సన్ అపర్ణ ప్రసంగానికి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిణీ సందేశాన్ని, ప్రమాణాన్ని సభలో చదివి వినిపించి నేతలు ప్రజలచేత ప్రమాణాన్ని చేయించారు. అనంతరం ఛేర్‌పర్సన్ అపర్ణ మాట్లాడుతూ రాష్ట్రవిభజన తరువాత కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఆర్థిక పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నూతన రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతూనే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నారని అన్నారు.అలాగే రైతులకు రుణమాఫీలు, మహిళా సంఘాలకు కొత్తరుణాలను అందిస్తున్నారని తెలిపారు. అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, విడోలకు, ప్రతిఒక్కరికి ప్రభుత్వ పెన్షన్ అందాలనే లక్ష్యంతో 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు తీసుకుని రెండునెలల్లో పెన్షన్లను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కింద ప్రతిగ్రామం, పట్టణాల్లోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. ప్రభుత్వ నినాదానికి అనుగుణంగా ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో తప్పనిసరిగా మరుగుదొడ్డిని

జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ ఛేర్మన్ కోడెల అపర్ణ



నిర్మించుకుని పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజలకోసం, ప్రజా సంక్షేమంకోసం పాటుపడే ప్రభుత్వాలకు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని 3, 4, 15 వార్డుల్లోనూ తొలిరోజు జన్మభూమి కార్యక్రమాలను అధికారులు, అధికార పార్టీ నేతలు నిర్వహించి జన్మభూమి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు. నాయకుల ప్రసంగం అనంతరం ఆయా వార్డుల్లోని రేషన్‌కార్డు హోల్డర్లకు సంక్రాంతి కానుకలను అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛేర్మన్ ఆర్. శ్రీనాథ్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ వై. సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్య, డి.ఈ. వెంకటాచలపతి, ఇతర అధికారులు, సిబ్బంది, సీనియర్ కౌన్సిలర్లు అంజి, మస్తాన్, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, ఇతర నాయకులు, పలువురు కౌన్సిల్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మజాతర

గుత్తిరూరల్, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో మంగళవారం పెద్దమ్మజాతర ఘనంగా నిర్వహించారు. సంవత్సరం శూన్యమాసం నెలలో ఐదేళ్లకు ఒకమారు గ్రామంలో జాతరనిర్వహిస్తారని.. ఈ జాతర వల్ల గ్రామంలో ప్రజలు సుఖసంతోషాలు జీవించాలని.. పెద్దమ్మతల్లి జాతర నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ జాతర సందర్భంగా ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, సోదరుడు హరినాథ్‌గౌడ్, అలాగే గుంతకల్లు వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త వై. వెంకటరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్యయాదవ్ లతోపాటు ఆయా రాజకీయ నాయకులు పాల్గొన్నారు. అనంతరం విందు భోజనాలు ఏర్పాటుచేశారు. దీంతో గ్రామంలో పండుగవాతావరణం నెలకొంది. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ యువరాజు, పోలీసులతో గట్టి బందోబస్తు చర్యలు ఏర్పాటు చేశారు.



జాతరలో పాల్గొన్న వైవీఆర్

తొలిరోజు జన్మభూమి కార్యక్రమాలకు జనం పలుచన

జనసమీకరణపై అధికారులతో పాలకుల సమాలోచన

గుంతకల్లు, జనవరి 02, ప్రభాతవార్త :

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడత మాఊరు... జన్మభూమి కార్యక్రమానికి జనం పలుచగా హాజరవుతున్నారు. మంగళవారం జన్మభూమి తొలిరోజు కార్యక్రమాలు మున్సిపాలిటీలోని 2, 3, 4, 15 వార్డుల్లో జరిగింది. ఈ నాలుగు వార్డుల్లో ఒక్క 2వ వార్డు మినహా తక్కిన 3వార్డుల్లో సభలకు జనం నామమాత్రంగా హాజరయ్యారు. దీంతో అధికార పార్టీ నాయకులు విస్తుపోవాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యక్రమాలు ముగిసిన వెంటనే పట్టణ పాలకులు, మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. జన్మభూమి సభలకు జనం ఎందుకు తక్కువసంఖ్యలో హాజరవుతున్నారో వివరాలను తెలుసుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను అందుకున్న జనం ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కాకపోతే ఎలా? అధికారులు, సిబ్బంది మీరేం చేస్తున్నారు. ముఖ్యంగా ఏవార్డుకు ఆవార్డుల్లో మహిళా సమాఖ్యల సభ్యులు, మహిళా సంఘాల కార్యకర్తలు, పెన్షనర్లు, రేషన్‌కార్డు హోల్డర్లను తప్పనిసరిగా జన్మభూమి సభలకు హాజరయ్యేలా అధికారులు వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో ఛేర్‌పర్సన్ అపర్ణ, అధికార పార్టీ నేతలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

అమగొండ పాళ్యం రాఘప్పగారిపల్లి గ్రామాలను ఆదర్శంగా మారుస్తా -ఛీఫ్ విప్ పల్లె

పుట్టపర్తిటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

పుట్టపర్తి మండలంలోని మారుమూల గ్రామాలైన అమగొండపాళ్యం, నాగప్పగారిపల్లి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని.. ఈరెండు గ్రామాలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని ప్రభుత్వ ఛీఫ్ విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఐదవ విడత జన్మభూమి-మావూరు కార్య క్రమంలో భాగంగా మొదటి రోజు పుట్టపర్తి మండలంలోని అటవీ ప్రాంతాలైన అమగొండపాళ్యం, రాఘప్ప గారి పల్లిలో గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఛీఫ్ విప్ పల్లె మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల్లో అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, గృహాలు మంజూరు చేస్తామని.. ఈగ్రామాలను సర్వోత్య ముఖాభివృద్ది చేసి గ్రామాల రూపురేఖలు మారుస్తానని ఆయన పేర్కొన్నారు. తొలుత గ్రామసరిహద్దులో రూ. 4.20 కోట్లతో నిర్మించిన రహదారిని కలెక్టర్ వీరపాండియన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. దాదాపు 8 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి అటవీశాఖ అధికారులు తమ పరిధిలోని భూమిని కేటాయించి అభివృద్ధికి సహకరించడం గొప్పవిషయమన్నారు. గ్రామంలో అన్ని రకాల అభివృద్ధికి రూ. 20 కోట్లు ఖర్చు చేశామని.. ఈరెండు గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీరులో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉందని గ్రామస్తులు తెలుపుగా.. ఈ గ్రామానికి ఫ్లోరైడ్ రహిత నీటి ప్లాంటును మంజూరు చేస్తానన్నారు. అమగొండ పాళ్యం నుండి అటవీ ప్రాంతం గుండా బొంతలపల్లికి రహదారి నిర్మాణానికి సంబంధించి అధికారులు పరిశీలన జరపాలన్నారు. ముఖ్యమంత్రి కృషి వల్ల ఈనెల 7వతేదీ లోపు అనంతపురంలోనే అతిపెద్ద చెరువు బుక్కపట్నం చెరువుకు నీరు నింపి. 11న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేత తెప్పోత్సవం నిర్వహిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ వీరపాండియన మాట్లాడుతూ ప్రజలు అధికారుల చుట్టు తిరుగకుండా, అధికారులనే గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమస్యల తెలుసుకుని వాటి పరిష్కారానికి జన్మభూమి- మావూరు గొప్ప వేదికన్నారు. జిల్లాలోని 1003 పంచాయతీలు 377 వార్డులలో జన్మభూమి- మావూరు కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అమగొండపాళ్యం ప్రజలు దశాబ్దాలుగా కోరుతున్న రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసి ఇక్కడికి వచ్చామని, గ్రామంలో తాగునీరు, కాలువ నిర్మాణం, విద్యుత్ సరఫరా లాంటి విషయాలను గ్రామ ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు అందరికి అవసరమని.. 29 మరుగుదొడ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారన్నారు. నార్సింపల్లి తాండా వాసులకు అటవీ పట్టా భూములను 6-ఎఫ్‌ఆర్ స్కీం కింద మంజూరు చేస్తామని తెలిపారు. పూర్తిగా అటవీ ప్రాంతంలోనున్న ఈ గ్రామాన్ని ఏకలాజికల్ టూరిజం కింద అభివృద్ధికి అవకాశం ఉందని.. ఈ విషయం ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతకు మునుపు అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భవతులకు సీమంతం నిర్వహించారు. అనంతరం రహదారి నిర్మాణంలో భాగ పనిచేసిన అధికారులను, గుత్తేదారులను ఛీఫ్ విప్ కలెక్టర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భరత్, ఆర్డీవో రామ్‌మోహన్, డీఎఫ్ఓ చంద్రశేఖర్, హౌసింగ్ ఈఈ చంద్రమౌళిరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ, డీఈ,ఈఈ లతోపాటు తహశీల్దార్ సత్యనారాయణ, ఎండీవో సుబహాన్, అమగొండ పాళ్యం సర్పంచ్ రంగమ్మ, వైస్ ఎంపిపి బొమ్మయ్య, ఎంఈవో వెంకటరమణనాయక్, టీడీపీ పుట్టపర్తి రూరల్ కన్వీనర్ విజయ్‌కుమార్, నాయకులు ఆదినారాయణరెడ్డి, కేశవ, రంగనాథ్, పుల్లయ్య పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందాలి

చెన్నేకొత్తపల్లి,జనవరి02, ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులందరికి అందించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. మండల పరిధిలోని బసినేపల్లి గ్రామంలో 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అధికారులను గ్రామాలకు జన్మభూమి-మాఊరు అనే కార్యక్రమం ద్వారా పంపుతున్నామన్నారు. కావున ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు.

గతంలో నాలుగు విడతలుగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో వచ్చిన అనేక అర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాధికారిక మిత్రలను ఎంపిక చేయడం జరిగిందని ఒక్కొక్కరు 35 కుటుంబాలకు సంబంధించి పని చేస్తారన్నారు. వీరు ఈ కుటుంబాలకు ప్రభుత్వం అర్థికంగా నుండి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన వారికి అందే విధంగా చూస్తారన్నారు. రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులలో ఉన్నప్పటికి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు.ఆయన అడుగు జాడల్లోనే తాము పని చేస్తున్నామన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలకు తెలుగుదేశం పార్టీ పాలనలోనే న్యాయం జరుగుతుందనారు. చంద్రన్న మాట ఇస్తే దానిని తప్పక అమలు చేస్తారని మంత్రి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీల్లో దశల వారిగా అమలు చేస్తున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం ఎంతో అభివృద్ది చెందిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను లబ్దిపొందిన వారు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు చంద్రన్న పెళ్ళికానుక అనే పథకాన్ని అమలు చేస్తారని దీనిని త్వరలో ప్రకటిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను ప్రతి కుటుంబం లబ్దిపొందిదన్నారు. రైతులు వారి పొలాల్లో ఫారంపాండ్‌లను తవ్వుకోవాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటాలని మంత్రి ప్రజలకు సూచించారు. కార్యక్రమం ముందు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శాఖల వారిగా వారి వారి చేసిన ప్రగతిని చదివి వినిపించారు. ఆటల పోటీలు,ముగ్గుల పోటీల్లో గెలుపొందిన బాలబాలికలు,మహిళలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామానికి చేరుకున్న మంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రత్యేకఅధికారివెంకటేశ్వర్లు,పశుసంవర్ధక శాఖ జేడీ సన్యాసిరావు,ధర్మవరం ఆర్డీవో బాలానాయక్,తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో రామాంజినేయులు, ఈవోఆర్డీ విజయలక్ష్మి,ఏపీఎం నాగేంద్ర,ఎంపీపీ అమరేంద్ర,జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి, స్థానిక సర్పంచ్ చిన్న నరసింహులుతో పాటు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఏపీటీఎఫ్ డైరీ,క్యాలెండర్‌ను అవిష్కరించిన మంత్రి పరిటాల సునీత

మండల పరిధిలోని బసినేపల్లి గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్‌కు సంబంధించి 2018 సంవత్సరానికి సంబందించిన డైరీ,క్యాలెండర్‌ను మంత్రి పరిటాల సునీత చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజశేఖర్, సంఘం అధ్యక్షుడు మారెప్ప,ఉపాధ్యక్షుడు నాగభూషణంతో పాటు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా కళలను కాపాడుకోవాలి

లలిత కళా పరిషత్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాలు సాయంత్రం ఆర్ట్స్ కళాశాల మైదానంలో బహిరంగ సభతో ప్రారంభమయ్యాయి. లలిత కళా పరిషత్ నారాయణస్వామి, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నీలి ఈశ్వరయ్యల అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, కర్నాటకకు చెందిన బైరేగౌడ, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, రచయితలు డాక్టర్ శాంతినారాయణ, రమేష్‌నారాయణ, ఏలూరి యంగన్న, తరిమెల అమరనాథ్‌రెడ్డి, కంబదూరి నబీరసూల్, శ్యాంసుందరశాస్త్రి, అప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌జీఎం బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిమామిడి యాదగిరి, మాజీ అధ్యక్షులు ఎం.జగ్గరాజు, దేవేంద్ర, కర్నాటకకు చెందిన సముదాయి సంస్థ ప్రధాన కార్యదర్శి దేవేంద్రగౌడ్, సంఘీభావంగా ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రానాయక్, ప్రజా కళామండలి కార్యదర్శి జె.కోటి, బళ్లారి రాఘవ కళామందిరం అధ్యక్షులు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు రమేష్‌గౌడ్ పాటిల్, రామాంజినేయులు, కదిరి నరసింహులు తదితరులు మాట్లాడారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు డి.గోవిందరాజులు స్వాగతోపన్యాసం చేశారు. జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి గుత్తా హరి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఆచార్య రాచపాళెం మాట్లాడుతూ తెలుగు సినిమాల్లో రైతులు, కూలీలు, వృత్తిదారులు, కార్మికులు కనిపించకపోవడం బాధాకరమన్నారు. నాసిరకం సరుకుగా మారిన సినిమాలో హాస్యం పేరుతో అపహాస్యం ఉంటోందన్నారు. సెక్స్, క్రైం, బూతులు అధికంగా ఉంటున్నాయన్నారు. సినిమాలు ప్రభువుల వైపు నిలుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజానాట్యమండలి వంటి సంస్థలు ప్రజల వైపు నిలబడుతున్నాయని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

కట్టిపడేసిన కళారూపాలు

సాయంత్రం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రముఖ సినీనటులు, దర్శకులు, రచయిత ఎల్‌బీ శ్రీరామ్ ప్రజా నాట్యమండలి కళారూపాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు మాదాల రవి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, జి.ఓబులు, కళాశాల ప్రిన్సిపాల్ నేమకల్లు రంగస్వామి, జానపద వృత్తి కళాకారుల సంఘం సుబ్బారెడ్డి, నాగేంద్రకుమార్, శివారెడ్డి, లెక్చరర్ ప్రగతి, ఏలూరి యంగన్న, ఆదరణ సంస్థల అధినేత నల్లపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు ఈ సందర్భంగా ప్రదర్శించిన కళారూపాలు చూపరులను కట్టిపడేశాయి. అధిపత్య భావాలు, ఛాందస భావాలు, ప్రశ్నించే తత్వం, ప్రతిఘటన, ప్రగతి కోసం, మహాగళం వేమన, ఒకే ఒక్క వేమన-వేగుచుక్క లెక్క 6న వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మళ్లీమళ్లీ వేమన పద్యమే చైతన్యాన్ని అందిస్తుందని, పాలకులే పోషకులై మూఢత్వాన్ని పెంచుతున్నారని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పెద్దనోట్ల రద్దు, ఏటీఎం కష్టాలు, ప్రత్యేకహోదా, ప్రత్యేక ప్యాకేజీ వంటి అంశాలపై కళాకారులు రూపొందించిన నాటక అహూతులను ఆలోచింపచేసింది. కళాసైనికుడు సఫ్దర్‌హష్మీ, ప్రజా కళాకారులు గరికపాటి రాజారావులకు జోహార్లు అంటూ నినదించారు.

బహిరంగసభలో ఎల్‌బీ శ్రీరామ్, మాదాల రవి

అంతకుముందు కళాశాల మైదానంలో జరిగిన బహిరంగసభలో సినీనటులు ఎల్‌బీ శ్రీరామ్, మాదాల రవి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, ఎస్‌కె వలీ, ప్రధాన కార్యదర్శి పులిమామిడి యాదగిరి, సహాయ కార్యదర్శులు పీవీ రమణ, క్రాంతికుమార్, జిల్లా అధ్యక్షులు నీలి ఈశ్వరయ్య, కార్యదర్శి పూజారి శ్రీనివాసులు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ డి.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు. బహిరంగ సభకు కళాకారులతోపాటు స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అభ్యుదయ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని సినీనటులు పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు సాయం చేయడానికి ఆలోచించరాదని సూచించారు.

ఐక్యమత్యంతోనే అభివృద్ధిసాధ్యం .. మంత్రి కాలవ

చేయాలని తెలిపారు. జన్మభూమి సమావేశాలు రాజకీయ సమావేశాలుగా మారకుడదని వినూత్నరీతిలో ఆయన ప్రజలకు సమస్యలు పరిష్కారం, అభివృద్ధి పనులు చర్చించుకొని ముందుకు సాగేలా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి పనికి ప్రభుత్వం ఆధార పడకుండా ప్రజలు తమ పరిధిలోని పనులను చేసుకొనేలా తయారు కావాలని మంత్రి సూచించారు. మనది చిన్న రాష్ట్రం అవసరాలు అధికం ఆర్థిక వనరులు స్వల్పంమని ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నాడని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యలకు పెద్దపీట వేస్తూ వాళ్ళ అభిమాన్ని పొందడానికి ప్రజలు ఆనందంగా జీవించడానికి సీఎం అహర్నిషలు పాటుపడుతున్నారని ఇది అందరు గుర్తించాలని ఆయన చెప్పారు. ప్రధానంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి చంద్రబాబు ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రజలు సీఎంను రించాల్సిన అవరం ఎంతైనవుందని ఆయన తెలిపారు. ప్రజలు జన్మభూమి ప్రతి గ్రామంలోనూ పండుగలా జరగాలని ప్రతి కుటుంబము ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కాలన్నదే సీఎం లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కార్యక్రమానికి విచ్చేశారని ప్రజలు తమ సమస్యలపై ధరఖాస్తులు ఇచ్చుకోవాలని ఆయన వివరించారు. అర్హులు పక్కాఇళ్ళు, ఫించన్లు, బియ్యంకార్డులు తదితర అవసరాలకు అధికారులకు ధరఖాస్తులు చేసుకోవాని తెలిపారు.

జన్మభూమితో సమస్యలు పరిష్కారం- జెడ్పీ పూల :

జన్మభూమి- మాఊరు కార్యక్రమంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలన్న సదుద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జెడ్పీ చైర్మేన్ పూల నాగరాజు సూచించారు. కార్యక్రమంలో ప్రతిజ్ఞ విధంగా ప్రతి ఒక్కరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. పింఛన్లు, రైతురుణమాఫీ, ఎన్టీయార్ పక్కా గృహాలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అర్హులకు అందజేసేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరు మనది అనే సంకల్పంతో అందరం కలిసి మెలిసి అభివృద్ధి పనులపై చర్చ జరిపినప్పుడే అభివృద్ధి సులువవుతోందని ఆయన చెప్పారు. రాష్ట్రం లోటుబడ్జెట్‌తో ఉన్నప్పటికి రాష్ట్రాభివృద్ది కుంటుపడకుండా ప్రజల సంక్షేమాన్ని విస్మరించకుండా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడుని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, హౌసింగ్ పీడీ సెల్వరాజు, ప్రత్యేక అధికారి పరంధామయ్య, తహశీల్దార్ ఖతీజున్ కుప్రా, ఏపీడీఓ శివయ్య, విధ్యుత్ ఏడీఈ బలసింహరావు, ఎంపీపీ పుష్పావతి. తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, నాయకులు నాగళ్ళి రాజు, మోహన్‌రెడ్డి, మహబలి, మారెన్న, తిప్పేస్వామి, ఎంపీటీసీలు వెంకటేశులు, అంజన్‌రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా బనశంకరీ దేవి ఉత్సవాలు

అమరాపురం, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో హాలుకూరు గ్రామంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా వైభవంగా బనశంకరీ దేవి ఉత్సవాలను గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవత ఉత్సమూర్తిని తెల్లవారుజామున గ్రామసమీపంలోని చెరువు వద్ద గంగ పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి దేవాలయంలో ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం అమ్మవారికి ఆలయ అర్చకులు వివిధ రకాల పూలలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి దర్శించుకుని పండ్లు, పూలు, తదితర పూజా సమాగ్రిని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున విచ్చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బనశంకరిదేవి యువక సంఘం అధ్యక్షులు నీలకంఠ, కాంతరాజ్ ఆధ్వర్యంలో తూమకూరు పట్టణంలోని అభిమాని ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.



బనశంకరీ దేవి ఊరేగింపు దృశ్యం

అర్హులందరికి పక్కా ఇళ్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఛీప్ విప్ పల్లె

పుట్టపర్తిటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

పుట్టపర్తి నగర పంచాయతీలో అర్హులైన పేదలందరికి పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని ఛీప్ విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఐదవ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పుట్టపర్తి మునిసిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి మునిసిపాలిటీకి దాదాపు 300 ఇళ్లు మంజూరు చేశామని.. అందరికి ఇళ్లు పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించుకునే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలన్నారు. జన్మభూమి-మావూరు గ్రామ సభలో పాల్గొని చేసిన అభివృద్ధిని.. చేయాల్సిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పట్టణంలో మొదటి వార్డులో జరిగిన అభివృద్ధి పనులను ఆయన వివరించారు. మునిసిపాలిటీ పరిధిలో నిధులు పుష్కలాంగా ఉన్నాయని.. పుట్టపర్తి అంతగా సీసీ రోడ్లు వేయిస్తానని.. డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తామన్నారు. అనంతరం ఇంటి స్థల మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవార్డు కౌన్సిలర్ ఓబిలేసు, ఛైర్మన్ బెస చలపతి స్పెషల్ ఆఫీసర్ భరత్, మునిసిపల్ కమిషనర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, పుడా ఛైర్మన్ సుధాకర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు చింతాదామోదర్, తెదేపా పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, నాయకులు మహ్మద్‌రఫీ, ప్రసాద్, పెద్దరాసు సుబ్రమణ్యం, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటి విడతలో ఒకేసారి రుణమాఫీ అయినవారు 721

- అర్హులైన లబ్దిదారులు 530.. ఋణమాఫీ పొందిన వారు 1278



రాప్తాడు, జనవరి 2 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బ్యాంకుల్లో రుణం ఉనన రైతులకు రూ.50వేలు ఒకేసారి రుణమాఫీ, రూ.50వేలు - రూ.1.50వేలులోపు విడతల రుణమాఫీ చేసినట్లు రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. గతేడాది డిసెంబరు 29న నియోజకవర్గానికి సంబంధించి రైతు రుణ ఉపశమన పరిష్కార వేదికలో భాగంగా తక్షణ పరిష్కారానికి సంబంధించి విజయవాడకు చెందిన సాంకేతిక నిపుణులతో కంప్యూటర్లను ఏర్పాటుచేసి రైతుల నుంచి పట్టాదారు పాసుపుస్తకం, అధార్, బ్యాంకు ఖాతా, రేషన్‌కార్డుల వివరాలను సరిచూడగా మొత్తం 1808మంది అర్జీలు ఇచ్చారన్నారు. ఇందులో భాగంగా 721 మంది రైతులకు ఒకేసారి రుణమాఫీ, 254మంది రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుబుక్కు, బా ్యంకు ఖాతా నెంబర్లు సరిగా అందజేయని వారు, బంగారు నగలపై రుణానికి సంబంధించి రుణమాఫీ జమ అయిన వారు 125మంది, 172 మంది రైతులు ఎలాంటి వివరాలు లేనివారు ఉన్నారన్నారు. రేషన్‌కార్డులలో చనిపోయినవారి సంబంధీకులు 49 మంది, రుణమాఫీ బాండ్లు పోగొట్టుకున్నవారు 105, రేషన్‌కార్డుల్లో ఇతర కుటుంబాలు కలిసిన వారు 56మంది, పంట విస్తీర్ణాల సవరణ 46మంది, ఉద్యాన పంటలకు సంబంధించి 8మంది, మూడవ విడత రుణమాఫీ బా ్యంకులో జమకాని వారు 272మంది ఉండగా మొత్తం అందరు కలిసి 1808మంది ఉన్నారన్నారు. ఇవన్నింటికీ కలిపి మొత్తం రూ.9లక్షల 53లక్షలు రావాల్సి ఉందన్నారు. 1808మందిలో అర్హులైన లబ్దిదారులు 530మంది ఉండగా.. రుణమాఫీ పొందిన వారు 1278మంది ఉన్నారన్నారు.

వందశాతం మరుగుదొడ్ల లక్ష్యంగా ముందుకెళ్దాం

- జన్మభూమి - మా ఊరు సభలో కలెక్టర్, ఎంఎల్ఏ





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎంఎల్ఏ పార్థసారథి

పెనుకొండ, జనవరి 2 ప్రభాతవార్త

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణామే లక్ష్యంగా ముందుకెళ్దామని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, ఎంఎల్ఏ బి.కె.పార్థసారథి పేర్కొన్నారు. మండలంలోని గుట్టూరులో మంగళవారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో కలెక్టర్, ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో అర్హులైన వారు రేషన్‌కార్డులు, మరుగుదొడ్లు, పింఛన్ల కొరకు అర్జీల రూపంలో ఇస్తే పరిశీలించి పరిష్కరించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. ఇప్పటివరకే ఈ కార్యక్రమం ద్వారా పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేశామని చెప్పారు. జిల్లాకు కియా పరిశ్రమ వరం అని ఇందులో ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని, స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని కాబట్టి ఈ ప్రాంత యువకులు తగిన శిక్షణ తీసుకుని ఉదో ్యగం కోసం ప్రయత్నించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు గ్రామంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని పరిష్కరించాలని కోరగా త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. అలాగే కురుబవాండ్లపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఓ క్వారీ నుంచి దుమ్ము, ధూళి అధికంగా వస్తోందని గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించగా పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. జన్మభూమి - మా ఊరు సభలో పింఛన్‌కు సంబంధించిన 20, రేషన్‌కార్డులకు సంబంధించి 27, హౌసింగ్‌కు 79, మొత్తం 134 అర్జీలు రాగా, మునిమడుగులో జరిగిన జన్మభూమిలో పింఛన్ కోసం 16, రేషన్‌కార్డుల కోసం 23, హౌసింగ్‌కు 80 మొత్తం 119 అర్జీలు వచ్చాయి. వీటికి అధికారులు రసీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, తహశీల్దార్ హసీనానసుల్తాన, ఎంపిడిఓ శివన్న, నాయకులు జడ్పిటిసి నారాయణస్వామి, కన్వీనర్ శ్రీరాములు, కేశవయ్య పాల్గొన్నారు.

నరసింహాస్వామి హుండీలెక్కింపు



హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

కదిరి,జనవరి2,ప్రభాతవార్త:

ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి హుండీలెక్కింపు మంగళవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. 41రోజుకుగాను రూ:37,93,580లు నగదు 62 గ్రాములు బంగారు,కేజీ వెండివచ్చినట్లు ఆలయపాలకమండలి ఛైర్మెన్ వచ్చిపులును నరేంద్ర, కార్యనిర్వహానాధికారి డి,వెంకటేశ్వరరెడ్డి, పర్యవేక్షణాధికారి అక్కిరెడ్డి,పాలకమండలిసభ్యులు రఘునాథరెడ్డి, రవికుమార్, నాగరాజు, ఆంద్ర ప్రగతి గ్రామీణబ్యాంక్ సిబ్బంది పాల్గోన్నారు.

ధనాపురం నుంచి రాష్టస్థాయి ప్రదర్శనకు ఎంపిక

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త

ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు నెల్లూరు కేంద్రంగా జరగనున్న రాష్ట్ర స్థాయి వైజా ్ఞనిక ప్రదర్శనకు పరిగి మండలం ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎన్.సుకన్య ఎంపిక య్యారు. అదేవిధంగా విద్యార్థి విభాగం నీటితో నడిచే వాహనం అంశంలో విద్యార్థులు శిరీషా, గుల్జార్‌బాను ఎంపికయ్యారు. వీరికి మరో ఉపాధ్యాయురాలు రాధమ్మ గైడ్ టీచర్‌గా వ్యవహరిస్తారని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన వీరిని అభినందించారు.

వరదనీటిని నమ్ముకునే రూ.194 కోట్లతో ప్రాజెక్టు

- కమిషన్ల కోసమే బాలకృష్ణ భూమిపూజ - మార్కెట్, ఎంసిహెచ్‌లు ప్రారంభించి వదిలేశారు - టిడిపిపై వైసిపి ఇన్‌ఛార్జి నవీన్ ఫైర్



విలేకరులతో మాట్లాడుతున్న నవీన్‌నిశ్చల్

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త

శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో జీడిపల్లి వరకు నీరు వచ్చాయని ఇంతవరకు ఈ ప్రాజెక్టుకు రావాల్సిన నీటికే కేటాయింపులు జరగలేదని, జీడిపల్లి నుంచి గొల్లపల్లికి వచ్చే నీరు పూర్తిగా వర్షాధారం అయినందున దీనిని నమ్ముకుని రూ.194 కోట్ల వ్యయంతో హిందూపురానికి నీరు ఇస్తామని ఎంఎల్ఏ బాలకృష్ణ చెబుతూ భూమిపూజ చేయడం ప్రజలను వంచించడమేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నవీన్‌నిశ్చల్ ధ్వజమెత్తారు. ప్రజాధనాన్ని ఏ రకంగా కమిషన్ల రూపంలో తినాలన్న ఆలోచనతోనే భూమిపూజలు చేశారని విమర్శించారు. మంగళవారం ఉదయం తన నివాసంలో మీడియా సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. గొల్లపల్లి ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా పథకం ద్వారా నీటిని చిత్తూరుకు తీసుకెళ్లే పనులు ఓ వైపు జరుగుతుండగా కియా కార్ల పరిశ్రమకు ఇక్కడి నుంచే నీటి కేటాయింపులు చేశారని స్పష్టం చేశారన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి హిందూపురానికి నీటి సరఫరాకు 0.3 టిఎంసి కేటాయింపు జరిగిందని చెబుతూ మభ్య పెడుతున్నారన్నారు. ప్రజలు నీటి కష్టాలను ఆసరా చేసుకుని హిందూపురంలో మునిసిపాల్ పాలకవర్గం నీటి ట్యాంకర్ల సరఫరా పేరుతో లక్షలాది రూపాయలు స్వాహా చేసిన విషయం జిల్లా నుంచి రాష్ట్రానికంతా తెలిసిందేనని గుర్తు చేశారు. అంతేకాకుండా భారీగా లంచాలు తీసుకున్నారన్న విషయం టిడిపి బజారుపాలు చేసిందని విమర్శించారు. మునిసిపల్ మార్కెట్ పడతోసి రెండున్నరేళ్లు కావస్తుండగా కొన్నినెలల కిందట భూమిపూజ చేసి ఎంఎల్ఏ చేతులు దులుపుకున్నారని ఇంతవరకు అంగుళం పని కూడా జరగలేదన్నారు. ఇదే తరహాలో రూ.20 కోట్లతో మాతాశిశు సంరక్షణ కేంద్రం భవనాన్ని ఎంఎల్ఏ ప్రారంభించగా అదేరోజు మూతబడిన ఆస్పత్రి తలుపులు ఇంతవరకు తెరుచుకోలేదంటే పాలకుల చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. నిసిగ్గుగా రైతులకు కేటాయించాల్సిన రైతు రథం ట్రాక్టర్లను పసుపు చొక్కాలు పక్కదారి పట్టించాయన్నారు. బాలయ్య నియోజకవర్గంలో బహిరంగంగా తెలుగుతమ్ముళ్లు ట్రాక్టర్లను సొంతం చేసుకుని నిజమైన రైతులను దగా చేశారని విమర్శించారు. స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకుని చుట్టపుచూపుగా ఎంఎల్ఏ ఇక్కడికి వస్తుండడంపై జనంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదన్నారు. మూడున్నరేళ్లు గడిచినా ఇంతవరకు పురం ప్రాంతంలో ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేకపోయారని, రాఘమయూరి పేరుతో సిఎం వేసిన శిలాఫలకం ఇప్పుడు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. సంతూర్ సోపు ఫ్యాక్టరీ తెస్తామని ప్రగలా ్భలు పలికారని ఎంఎల్ఏను ఎద్దేవా చేశారు. దోచుకోవడానికి ఎలాంటి మార్గాలు ఉన్నాయోనన్న నిత్య శోదనతోనే టిడిపి పాలన సాగుతోందని జనం బుద్ ్ధచెప్పే రోజులు త్వరలోనే వస్తాయని అన్నారు. సమావేశంలో ప్రశాంత్‌గౌడ్, మల్లికార్జున, శివ, ఆసీఫుల్లా, బాలాజీ, రమేష్, ఫజులూర్‌రెహామాన్, కొల్లకుంట శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైల్వే సిబ్బందికి నూతన సంవత్సర కానుక..!

- 1138మందికి పదోన్నతులు

గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త

గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పలు విభాగాల్లో పనిచేయు 1138మంది రైల్వే సిబ్బందికి పదోన్నతులు కల్పించినట్లు డీఆర్ఎం విజయప్రతావ్‌సింగ్ వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగంలో 138, ఎలక్ట్రికల్(నిర్వహణ) విభాగంలో 46, సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్‌లో 54, మెడికల్‌లో 12, డీజిల్ షెడ్లలో (విద్యుత్ విభాగం)193, మెకానికల్ విభాగంలో 189, క్యారేజ్ అండ్ వ్యాగన్ విభాగంలో అత్యధికంగా 326, రన్నింగ్ కేడర్‌లో 167, మినిస్ట్రీరియల్ విభాగంలో 13మంది రైల్వే సిబ్బందికి మొత్తం కలిపి 1138 మందికి పదోన్నతులు కల్పించామన్నారు. దీంతో పదోన్నతులు పొందినవారికి వచ్చే జులై నుంచి కొత్త ఇంక్రిమెంట్‌కు అర్హులవుతారన్నారు. లేనిపక్షంలో వారికి మరో ఏడాదిన్నర తర్వాత ఇంక్రిమెంట్లు లభించే అవకాశముండేదని అలాకాకుండా వచ్చే జులై ప్రారంభం నుంచే ఇంక్రిమెంట్లు వరి ్తంచేలా తమ సిబ్బంది పదోన్నతుల ప్రక్రియను పూర్తీచేస్తారన్నారు. సీనియర్ డీపీఓ బలరామయ్య, డీపీఓ లక్ష్మణరావు, ఏపీఓలు ఎట్టయ్య, సోపాన్‌పాడీలు తమ సిబ్బందితో రేయింబవళ్లు పనిచేసి రైలే ్వ సిబ్బందికి పదోన్నతులు కల్పించారన్నారు.